విడి పత్రిక ౧ అణా

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬ [illegible] అక్టోబరు 10 వ తేది 1935 గురువారము   అర్ధ సం॥ చందా రూ 3

సంపుటము ౧౦.   త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్   సంచిక [illegible]

శా శ ౧౮౫౭ శ్రీ యువ సం॥ ఆశ్వయుజ శు ౧౩ గురువారము [illegible]

మన రాష్ట్ర విద్యా విధాన చరిత్రము

ఆరవ నిజాం ప్రభువుగారి కాలము

—విద్యాభిమాని

హైదరాబాదు సంస్థానము భారతదేశస్వదేశసంస్థానము లన్నిటిలో విస్తీర్ణమునందేమి, జనాభాయందేమి, ఆదాయమునందేమి గొప్పదిగా పరిగణింపబడుచున్నది. ఇది ౮౨౬౯౮ చదరపు మైళ్ల విస్తీర్ణముగలదై, ఉత్తరమున ఖాందేశము-బేరారు-మధ్యపరగణాలును, తూర్పున వరదా-గోదావరీనదులును, దక్షిణమున కృష్ణా-తుంగభద్రానదులును, పశ్చిమమున అహమదునగరు జిల్లాలును ఎల్లలుగాగల దై యొప్పారుచున్నది. ఈ రాష్ట్రము యొక్క జనాభా ౧౯౩౧ సం॥ జనపరిగణనవేళకు ౧౪౪౩౬౧౪౮ కలదు. ఇందు ౨౧౨౨౯౮ పేరు అక్షరజ్ఞులు గలరు.

ఈరాష్ట్రము నాలుగు సూబాలుగను, ౧౬ జిల్లాలుగను, విభజింపబడి యున్నది. గ్రామములసంఖ్య ౨౧౯౯౮ గలదు. రాష్ట్రముయొక్క ఆదాయము ౧౨౮౦౦ లక్షలకు పైయగు ౧౯౩౦-౩౧ ఆదాయవ్యయపట్టికవలన కోట్ల రూపాయల లక్షలు అంచనా వేయబడినది తెలియుచున్నది.

ప్రపంచమునందలి ప్రతిదేశముయొక్కయు, రాష్ట్రముయొక్కయు నాగరికత ఔన్నత్యముననుసరించి ప్రజలవిద్యాస్థితిని బట్టి నిర్ణయింపబడునను విషయము అందరికిని విదితమే. అటులే హైదరాబాదు సంస్థానము నీవిషయమునందు పరీక్షించినచో చాల వెనుకబడి యున్నదని తెలియవలసి వచ్చును. భారతదేశము నందలి కొన్ని ముఖ్యరాష్ట్రములను పరిశీలించి చూచిన యీరాష్ట్ర విద్యా సంతృప్తికరముగ నభివృద్ధినొందక, హీనస్థితియందుగలదని దిగువ యంకెలవలన బోధపడగలదు.

రాష్ట్రము	ప్రతి వేయింటికి పురుషులు	స్త్రీలు
బెంగాలు	౧౮౦	౨౨
మద్రాసు	౨౧౫	౨౪
బొంబాయి	౧౭౬	౨౩
తిరువాన్కూరు	౪౦౮	౧౬౮
మైసూరు	౧౬౪	౩౩
బరోడా	౩౩౧	౭౯
హైదరాబాదు	౮౦	౧౨

రాష్ట్రముయొక్క విద్యాస్థితి యేలహీనదశయందుగలదు? ఇట్లుండుటకు విద్యాశాఖయందే కాని లేక విద్యావిధానమునందే కాని యేవేని లోపములు గలవా యను విషయములు ప్రస్తుతము కొంతకాలము నుండి ప్రభుత్వమువారి ఆలోచనయందుగలవు. ఇంతియగాక రాష్ట్రాభివృద్ధినిగోరు ప్రజానాయకులును యీవిషయమును గూర్చి తీవ్రముగా విచారించుచున్నారు. ఇట్టి ఆలోచనాఫలితముగా నీవత్సరమున నొక ప్రభుత్వవిచారణ సంఘము విద్యావిధానసంస్కరణములనుగూర్చి యాలోచించుటకై యేర్పడుపబడెను. ఈసంఘము పక్షమున విద్యాభిమానులగు అధికార, అనధికారేతర ప్రముఖుల [illegible] ప్రాయములు గనుగొనుచు చున్నది. అందుచే నిప్పుడు రాష్ట్రమునందీసమస్య ప్రాముఖ్యత గలిగియున్నది.

రాష్ట్రముయొక్క విద్యాభివృద్ధికి మూలకారణములగు సమస్యలనుగూర్చి యొట్టి యభిప్రాయములుగాని తెలుపుటకుపూర్వము యీవిద్యాప్రచారమెట్లు ప్రారంభింపబడినది, యెట్లభివృద్ధిగాంచినది తెలిసికొనుట ముఖ్యము.

ఈరాష్ట్రమునందు విద్యాప్రచారము ౧౨౭౩ ఫసలీకి సరియగు క్రీ.శ. ౧౮౫౪ సంవత్సరమున ప్రభుత్వ పక్షమున ప్రారంభింప బడెను. కాని సుమారు ౨౦ సంవత్సరములవరకు ఆనాడనారంభించినపట్టి క్రమవిధానముపై నిది నడుప బడజాలదేదు. అప్పటిరాష్ట్రస్థితి విషమదశయందుండెను. ప్రభుత్వముయొక్క ఆర్థికస్థితి విషాదకరమైయుండెను. ప్రజలయందు సర్వసామాన్యముగా జడత్వము వ్యాపించియుండెను. విద్యయొక్క లాభములను వీరు గ్రహింపజాలకుండిరి. కీ.శే. సభాలర్ జంగు బహాదురుగారు రాష్ట్రముయొక్క విషాదపరిస్థితులకును, ఆర్థిక హైన్యతకును, ప్రజలజడత్వమునకును కారణము విద్యావిహీనత సర్వత్ర వ్యాపించియుండుటయేనని భావించిరి. వీరు రాష్ట్ర రాజ్యాంగ సంస్కరణములు విద్యాభివృద్ధిపైననే ఆధారపడియున్నవను సారాంశమునకు వచ్చిరి. అందుచేతనే వీరు ఇతర రాజ్యాంగ సంస్కరణములతో బాటు విద్యాసమస్యనుగూడ నధిక ప్రాముఖ్యత నొసగిరి.

రాష్ట్రీయులందు విద్యా విషయమున నెట్టి ప్రాముఖ్యతలేకుండుటచే తాము చేయు కృషి ఫలవంతమగునో కాదో యను సంశయముతో నిర్బంధ ప్రారంభవిద్య యాచరణయందుంచరాదని యభిప్రాయమునకువచ్చిరి. కాని పరిస్థితులను గమనించి కొంతకాలము వీరీవిధానమును కొన్నితరగతులవరకు నిర్బంధముగవలసిన నవశ్యకతగలదని [illegible] ఫలితముగా క్రీ.శ. ౧౮౭౦ సంవత్సరమున నొక సర్క్యులరు ప్రకటింపబడెను. ఇందు [illegible] విషయములకేకాక ఎంతోముఖ్యమైనవి. నేను

[illegible]



కీలా   [illegible]

[illegible] అయిన [illegible] మతి జన్మించియుండెను.

రాష్ట్రము [illegible] ముగా [illegible] బడెను. [illegible] సరళు [illegible] ఇతర ప్రభుత్వ [illegible] చేయబడెను. [illegible] కొనగబడెను [illegible] దునని నియము కల్పింపబడెను. [illegible] సుమారు ౩౦ సంవత్సరములు [illegible] రాష్ట్రమునందు నిర్బంధ ప్రారంభ విద్య [illegible] గ్రహింపబడెను.

కీ. శే. ఆరవ నిజాం ప్రభువుగారు రాష్ట్రము విద్యాభివృద్ధినిగూర్చి ప్రత్యేక శ్రద్ధవహించియుండిరి. వీరు ౧౮౯౩ సం॥మున "నా ప్రజలయొక్క భావి సంతోష సౌఖ్యములు [illegible] గా పనిచేయుచున్నవారి సంతానముయొక్క విద్యాభివృద్ధి, బోధన వారిని [illegible] వక ఫలనందు తగిన భాగము తీసికొనుట కర్హులుగా జేయుటకు [illegible]" అని సెలవిచ్చియుండిరి. ఇట్లే ౧౮౯౫ సం॥మున విద్యాశాఖ పక్షమున ఘనత వహించిన శ్రీ ప్రభువుగారి కర్పించిన స్వాగత పత్రమునకు ప్రత్యుత్తర మొసగుచు "విద్యాభివృద్ధి యభివృద్ధికి మూలకారణములగు విద్యా [illegible] సమస్యల [illegible] విషయములకేకాక [illegible] నైనవి. నేను

[illegible] ముయొక్క [illegible] సాధారణ [illegible] విద్యా [illegible] ప్రజలయొక్క యభివృద్ధి గూర్చి [illegible] విద్యా [illegible] రాష్ట్రముయొక్క [illegible] ముఖ్యమైనది [illegible] రాష్ట్రముయొక్క విద్యావ [illegible] నట్టియు, [illegible] గలట్టియు, [illegible] ప్రభుత్వాధి కారులను, ప్రజలను [illegible] ప్రస్తుతము నీ విద్యాభివృద్ధికై [illegible] అత్యధిక కృషి [illegible] రాష్ట్రమనవ [illegible] ఫలములు [illegible] అని వ్రాసియుండిరి. ఈ వాక్యములవలన శ్రీవారికి తమ ప్రజలగూర్చియు, వారి విద్యాభివృద్ధిగూర్చియు విచారము ఎంతగా నుండెనో తెలుపగలదు.

క్రీ. శ ౧౮౭౪ సం॥మున నిజామురాష్ట్ర రాజ్యాంగమునందు కీ. శే. సభాలర్ జంగు బహాదురుగారు కొన్ని ముఖ్య సంస్కరణముల గావించిరి. అందు విద్యాశాఖయందును కొన్ని ముఖ్య సంస్కరణములను జేసిరి. దీని ద్వార విద్యాశాఖ ప్రధాన కార్యాలయమునందుగాక

౧౧ వ పేజి చూడుడు

మా చిన్న కథ

ఊర్వశి

[ఊహయే దీనికాధారము]

'గిరి'

ఉపోద్ఘాతం

సుందరమైన ఉద్యానవనం దేవలోకంలో. సూర్యుడు అప్పుడే అస్తమించాడు. ఇంకా వసంతవర్ణం అస్తమించని ఆకాశంలో పడమర వైపు, చెట్లకొమ్మలమీద చంద్రుడు. తూర్పున కొండాకొనలనుంచి ప్రకాశించడం మొదలెట్టాడు. వెన్నెలయినప్పుడే తోటంతా రంగంజరిగిన కొద్ది. చీకటిగావుండకొద్దిగా. అనేకరకాలపూలు వికసించడంచేత గమ్మత్తైన వాసన సామాన్యం దేవతల్లో కలగడం వల్లగా వుంది. పాలరాతి అంగుళమంత నిమ్మళంగా స్వచ్ఛమైన నీళ్లతో ప్రవహిస్తున్న కాలవకి పడమరవైపు పొగడచెట్టునున్న పుయ్యాల్లో కొంత మీదుగా వూగుతోంది ఊర్వశి. సన్నని కొంగు గాలి తీస్తోంది. వుయ్యాలకు కట్టిన ఫట్టీకి వచ్చినప్పుడల్లా ఆతేలవి స్నెలకొంగుల్లో ఊర్వశి దేహం మెరిసిపోతూ ఆకాశంకేసి ఎగిరెళ్లుతోంది. చాలా పల్చగావున్న ఆమె వస్త్రం కట్టులోంచి ఆమె దేహపు సుకుమారతనం, సౌకుం, మెరుపు అనుసరించినట్లు కనబడుతున్నాయి. వుయ్యాలవేగంగా వూగినప్పుడల్లా చెట్టు కొమ్మలు కదిలి పొగడపూలు ఆమెతల మీద రాలి వొక్కటొక్కటే అపుడప్పుడు ఆరు టి వెంట్రుకల్లోయిరుక్కుకుపోతున్నాయి. సన్నని పొడుగాటి రేఖలు భుజం ఎప్పుడూ నిద్రమబ్బులో వున్నట్టు కనబడే కళ్లు, ఇరవైరెండేళ్లు.

కాలవ అవలివైపు గులాబి పొదల మధ్యగా అర్జునుడు మెల్లమెల్లగా నడుస్తున్నాడు. ఒక పువ్వుకోసి ఇంకోపూదాన్ని చూసేటప్పటికి అదిబాగనిపిస్తోంది. ఇదివరకు కోసిందాన్ని కాలవలో పడేసి దీన్ని కోస్తాడు. ఇట్లా కోసికోసి పూలని అలిసిపోతున్నాడు. సన్నగావున్నా కండలుగావుంది దేహం. రెండుగజాలెత్తు. వుంగరాలుగా మెలికలు తిరిగిన గిరజాలు భుజాల మీదా చెంపలమీద పడుతున్నాయి. సన్నని కోరమీసం పెంచాడు. పొడుగాటి పట్టుచొక్కా వేసుకున్నాడు. మహాపల్ కప్పుల చెప్పులున్నాయి కాళ్లకి. పాదాంగనై అయిదేళ్లు.

ఊర్వశి హావరాగాలని విని విభ్రమం చెంది ఆ వైపు చూస్తాడు. ఊగుతోన్న ఊర్వశి అగుపడుతోంది. ఆరాగాన్నే వింటూ కిందికి చూడకుండా పరధ్యానం అ మాగ చెట్టు వైపు నడుస్తున్నాడు. అడుగుచివరన కాలుజారి నీళ్లలోపడతాడు.

అప్పుడు విని ఊర్వశి వుయ్యాలదిగి ఒక్క పరుగున కాలవదాటి అర్జునుణ్ని చేరుకుంటోంది. నీళ్లలోంచి అతని చేయి పట్టుకోసాగింది. లేపి ఆమ ఖం చూసి వదులుతోంది. మళ్లీపడతాడు అర్జునుడు నీళ్లలో. మళ్లీ తన రెండు చేతులూ పైకెత్తి లాగుతోంది. అర్జునుడు భయంతో ఊర్వశి ముఖాన్ని చూడలేక కిందికి చూస్తున్నాడు. మాట్లాడకుండా.]

ఊర్వశి

ఎట్లా వచ్చావు సిగలోకానికి? కొత్తవాడిలాగున్నావు. ఎవరు నువ్వు?

అర్జునుడు

భూలోకంనుంచి దేవేంద్రుడు పిలవనంపితే వచ్చా.

ఊర్వశి

ఏంచేస్తావు నువ్వక్కడ?

అర్జునుడు

హస్తినాపురాన్ని పాలించిన పాండురాజు పుత్రుడిని.

ఊర్వశి

(కొద్దిగా ఆలోచించి) ఓహో! అయితే నువ్వు అర్జునుడి సహోదరుడివా?

అర్జునుడు

నేనే అర్జునుడిని.

ఊర్వశి

(ఆశ్చర్యంతో) నువ్వే! నిజంగా?

అర్జునుడు

నిజంగా నేనే అర్జునుడిని.

ఊర్వశి

(అర్జునుడి భుజాలమీద చేతులేసి అతనిము ఖంలోకి వంగిచూస్తూ ఆనందంతో) నువ్వేనటోయి సుభద్రని పెళ్లిచేసుకుంది. సన్యాసివేషంతో ఎత్తుకపోయి పెళ్లిచేసుకున్నదొంగవి?

అర్జునుడు

(భయంతో వెనక్కి జరిగి సిగ్గుతో తల కింది కేసుకొని మాట్లాడకుండా నుంచుంటాడు.)

ఊర్వశి

(అతని దగ్గరకెళ్లి ఒకచేత్తో అతనియెడమ భుజాన్ని తట్టుతో, రెండవచేత్తో గడ్డాన్ని పైకెత్తుతో) ఏదీ, ఒక్కసారి చూడనీ. బాహువు గాండీవాన్ని పాశుపతాస్త్రాన్ని తెంచి ద్రౌపదిని లసవిలా చేసుకున్న ఆఅర్జునుడి ముఖాన్ని ఒక్కసారి చూడనీ!

అర్జునుడు

(తలపైకెత్తి అశ్చర్యభయాల్తో ఊర్వశిము ఖంలోకి చూస్తో మూగుడై నుంచుంటాడు.)

ఊర్వశి

నిజంగా యిన్నాళ్లు రాత్రింబవళ్లు మూడా లనికొంటుంటూ ఊహించుకుంటూన్న అర్జునుడి చిన్నిముఖం, కళ్లు, పెదవులు యివ్వేనా? (మరీ దగ్గరగా జరిగి అతని కంఠం చుట్టూ చేతు లేస్తోంది.)

అర్జునుడు

[మాటాడకుండా నాజూకుతో ఆచేతుల్ని వదుల్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.]

ఊర్వశి

[తనముఖాన్ని అతనిముఖానికి మరీదగ్గర గావుంచి] మరి, నావ్వా—నువ్వా, ఆఅర్జునుడివేనయితే, యిన్నాళ్లనుంచి నాహృదయంలో నాన మేగ్గపట్టుకున్న అర్జునుడివే అయితే, మాట్లాడవెందుకమ్మా? కంపిస్తున్నావెందుకు! అయ్యో! వణుకుతోందా గుండెలు తడిసిపోవడంచేత? చెప్పవమ్మా చలేస్తోందని? రా. యిట్లారా మన్మథులు మారుద్దాం. [అతని కంఠంచుట్టూ చెయ్యేసి నడిపిస్తోంది.]

అర్జునుడు

నువ్వెవరు!

ఊర్వశి

నేనా! నేనెవరినా? యింకా తెలీదనుకుంటున్నావా రాజా?

అర్జునుడు

నిన్నెక్కడా చూడలేదే యిదివరకు నేను!

ఊర్వశి

భూలోకంలో వుండేవాడివి. అందుకని తెలీదమ్మా! రా చెప్తా రా నేనెవర్నో చెప్తా.

[వెళ్లుతారు]

రంగోరంగం

[పెద్దగది. విత్రఖచితమైన ఆసనాలనేకా లున్నాయి అందులో. గోడలమీద మహావల్ తెరలున్నాయి. గదికిమధ్య నాలుగు దీపాలు వెలుగుతున్నాయి. కుడివైపున్న కిటికీలోంచి వెన్నెల్లో తెల్లగా మెరుస్తో నిద్రపోతూన్నతోట అగుపడుతోంది. సన్నని మందమారుతంతో ట్లోంచి గదిలోకి వస్తోంది. కిటికీపక్కన ఒక ఆసనంలో అర్జునుడు కూచున్నాడు. చింతగా భయంగా, రక్తహీనంగా వుంది ముఖం. క్రింద అతనికాళ్లదగ్గర తనచేతులు ఆసనంమీదుంచి వాటిమీద తలఆనించి కూచుంది ఊర్వశి. కళ్లూ ముఖం నవ్వుతూ ఆనందంగా వున్నాయి. పక్కన ఒకచిన్న బల్లపైన బంగారపు రెండు గ్లాసులు ఒకగిన్నె వున్నాయి. ఒకగ్లాసులో కొంచంగా పాలు. మరోదాంట్లో ద్రాక్షరసం వుంది]

అర్జునుడు

[ఒణుకుతున్నట్టు దీనంగా] తప్పు. అట్లా అనగూడదమ్మా!

ఊర్వశి

(ప్రేమా ఆనందంతో నవ్వుతున్నకళ్లతో) ఎందుకనగూడదమ్మా? [అతని చేతిని తన చేత్తో పెదిమలదగ్గరకు లాక్కుంటుంది.]

అర్జునుడు

[తనచేతిని వదిలించుకొని] పరస్త్రీలనంత తల్లిసమానులుగా భావించాలి. తెలిసికూడా.

ఊర్వశి

(అర్జునుడి గడ్డాన్ని తనచేతిలో పట్టుకొని) వినాలి, నాకొండా వినాలి. దేవలోకంవాళ్ళు చెప్పింది భూలోకంవాళ్లువినాలి. వినకుంటే తప్పు. మహాపాపం. నిన్ను ప్రేమించని స్త్రీలు నీకు పరస్త్రీలు నా రాజా! వాళ్లను నిజంగా తల్లిసమానులుగా భావించాలి నువ్వు. అదినీధర్మం కొని నేను వేరు, నాప్రాణం, నేను వేరు.

అర్జునుడు

(దీనంగా) పెళ్లాడిన స్త్రీలుతప్ప తక్కిన వాళ్ళంతా పరస్త్రీలమ్మా!

ఊర్వశి

(లేచి ముఖంలోకి సూటిగా చూస్తో) సుభద్ర ద్రౌపదీ, ముందు నీకు పరస్త్రీలు కారు? ఊఁ! ఆమెనెట్లా ప్రేమించావు? అది నీధర్మవిరుద్ధం కాదమ్మా?

అర్జునుడు

(మాట్లాడడు.)

ఊర్వశి

(లేచి చప్పట్లుకొడుతో గంతులు వేస్తో) అయ్యిందీ! చప్పున కౌగలించుకొని ముద్దు పెట్టుకుంటోంది.)

అర్జునుడు

(నిర్విణ్ణుడై) ఛీ! మూర్ఖత్వంగా యిదేమిటి? పాపభీతి కరంలా?

ఊర్వశి

[నవ్వుతూ] ఔను. చెప్పమ్మా సుభద్రేం కావాలి నీకు!

అర్జునుడు

భార్య కావాలి.

ఊర్వశి

నేనుమాత్రం కానుముందు?

అర్జునుడు

నాతో భూలోకం వస్తావా?

ఊర్వశి

వస్తే!

అర్జునుడు

[మాట్లాడడు.]

ఊర్వశి

ఏమమ్మా, వస్తే?

అర్జునుడు

(ఒణికిమాలుతున్న కంఠంతో) చేతులుజోడించి పాపం. తప్పు. ఇట్లాఅనుకోడం, వాదించడం కూడా మహాదోషం. నన్ను వదులమ్మా. ఒణికిపోతూ లుకుంటూ.

ఊర్వశి

(నిమ్మళంగా అర్జునుని సమానంగా పక్కన కూచోని) ఇట్లా నువ్వన్నదానికి విరుద్ధమనడం మహాపాపం. ఇతరులబాధకి ఇతరుల మృత్యువుకి కారణంకాడం మహాపుణ్యం. ఊఁ? ఔనా?

అర్జునుడు

అకారణంగా కారణమైతే యేంచేస్తాం!

ఊర్వశి

అకారణమేఅనుకో; అబాధనుంచి, మృత్యువునుంచి తప్పించడం నీచేతులోవుంటే, నువ్వట్లా చేస్తే యితరులకేమీ నష్టం కలుగకుంటే యెందుకు చేయొద్దమ్మా? అట్లాచేస్తే పుణ్యం యెందుకు రావొద్దు? ఇన్ని అనుకూలాలుండి నువ్వట్లాచేయకుంటే పాపంకాదు?

అర్జునుడు

[మాట్లాడడు]

ఊర్వశి

(నవ్వుతూ) చెప్పమ్మా యిప్పుడేమంటావో

అర్జునుడు

(మాట్లాడడు)

ఊర్వశి

(అతని కంఠంచుట్టూ చేతులేసి ముద్దుపెట్టుకుంటో) వదల్ను, నారాజా, యింక నిన్ను వదల్ను. వదులితే పారిపోతావ్. ఎగిరిపోతావ్ వద్దు? ఇట్లానే వుండాలిమనం. నామణీ. యిట్లానేవుండిపోవాలి ఆకాశంలో నక్షత్రాలున్నట్టు మనహృదయాలు శరీరాలు, యెప్పుడూ యిట్లానే, యింతదగ్గరగా, యిట్లా తాకుతూవుండాలి. ఏం, నారాజా, ఎట్లావుంది నారాజా? హాయని పించడంలా? నీ హృదయాన్ని విచారించు రాజా, తప్పకుండా సాక్ష్యమిస్తోంది. ఇతరులేమంటారో అనికాదు నామణీ, నీ హృదయమేమంటుందో విచారించు. కేవలం ఇతరుల అభిప్రాయాలపైనే ఆధారపడుండొద్దమ్మా. నీలాటి ధీరులకు, రాజులకు, అట్లాంటి దాస్యము తగదు. స్వాతంత్ర్యం వుండితీరాలి. తన అభిప్రాయాలముందు ఇతరుల అభిప్రాయాలని లెక్కించకుండా నడుచుకునే స్వాతంత్ర్యం వుండాలి. చూడు. చూడు. నీహృదయం, నీ అంతరాత్మ నీకేదో చెబుతోన్నాయి. విను. విను నాకొండా, విను. అదుగో నీకళ్లు నిజమంటున్నాయి. పెదిమలు అవునంటున్నాయి. ఇంకా నీహృదయాన్ని దాచకు నారాజా, దాచొద్దు.

అర్జునుడు

(కళ్లెంబడి రెండు నీటిచుక్కలు క్రిందపడ్డాయి. తెలినిధైర్యం తెచ్చుకొని, పళ్లబిగబట్టి, చప్పున ఆసనంనుండి లేస్తాడు. అతని కంఠాన్ని అల్లుకున్న ఊర్వశి చేతులు, తన బలాన్నంతా ఉపయోగించి అమెను విడదీసి తోసేస్తున్నాడు. ఆమె దగ్గరగావున్న బల్లపైబడి కిందపడుతోంది. అగ్గి, బంగారపుగ్లాసులూ ఆమెమీద పడతాయి. మోచేతికి పదునుకీగాయం తగులుతోంది.

ఎడమచేతివైపు ద్వారంలోంచి బైటికివెళ్లుతూ వెనక్కి తిరిగిచూస్తాడు. అట్లానే వొక్క నిమిషం అగుతాడు. పక్కనున్న స్టాండుమీద చేతులుంచి వాటిపైన తలవానించి ఊర్వశివైపు చూస్తో యేడుస్తాడు.

(ఊర్వశి లేస్తోంది. రుద్రాకారం దాల్చింది. ముఖమంతా ఎర్రబారి జాజుముద్దై అయింది. కళ్లు పెద్దచేసి పళ్లు పటపట కొరుకుతూ అర్జునుడివైపు చూస్తోంది. కోంకమూరాన అగింది.)

ఊర్వశి

ఇట్లా. వెళ్లు. ఒక్కనిమిషంనాకగుపడొద్దు. నాశనం చేస్తా. అశక్తుడవి. శాపవశాత్ నువ్వు కరోగ్రహించుకో. కలవకపోవు. ఈతకరావ, యీమహాభాగ్యాన్ని నిష్ఫలంచేసిన మూర్ఖుడా. కష్టం చేయగలను. నిన్ను నాకోడసేవకుడిగా వుంచ

గలను. కాని నీలాంటిదెచ్చినదు, నీచుడు నా పాద సేవకుగూడా తగడు. హస్తినాపురంలోని వేశ్యననుకున్నావు గావాలినన్ను! లేక కామాతురతకు తాళలేక లోకంలో ఇంకో మొగాడు దొరకక, నిన్ను ప్రతిమాలుతో, ప్రార్థిస్తూనడుకున్నాననుకుంటున్నావు గావాలి. నీకు తగిన శాస్తి చేసుందును. కాని వొద్దు. నువ్వు నాఅతిథివి. అందుకని దక్కావు. వెళ్లు. మళ్లీ ఆగు పట్టావంటే... ... ...

అర్జునుడు

(ఊర్వశి కాళ్ళమీద పడి యేడుస్తూ) క్షమించు. కాదు. వొద్దు క్షమించమనడానికికూడ ధైర్యంలేదు అంతటి నేరం చేశా. శపించి నన్ను దగ్ధంచేసెయ్యి. నా ఆత్మ నీకు వందనాలర్పిస్తోంది. కాని నన్ను ప్రాణాల్తో, తుచ్ఛప్రాణాల్తో తలిదమ్ముల్యాను అజన్మాంతంబాధపడటా నువ్వు సామాన్య స్త్రీవికావు. దేవతవు. అసహనభావం నీలోవుంది క్షమించు క్షమించాలి క్షమించేవరకు నిన్ను వదల్ను. (కాళ్లుపట్టుకుంటాడు.)

ఊర్వశి

నన్నింత అగౌరవపరచి, బాధించి,నీబాధను తగ్గించుకుంటూ ప్రాధేయపడుతున్నట్టు నటించడానికి సిగ్గేయడంలా? ఎంత టక్కరివి? ఒకికిపోయావతో వెళ్లు. [తలని తన్నుతోంది)

అర్జునుడు

వెళ్ళను. నువ్వేమన్నా సరే. వెళ్ళను. నన్ను క్షమించాల. ఏంచేయమన్నా చేస్తా.

ఊర్వశి

(ఆనందంతో లేచి మంకోబెట్టి) నిజంగా చేస్తావా?

అర్జునుడు

[పరధ్యాన్నంగా] ఆ.

ఊర్వశి

(చప్పున గట్టిగా కౌగలించుకొంటే ఆమె మెడలోవున్న ముత్యాలహారం ఆమెరొమ్మకు వొత్తుకుంటోంది. దాన్ని తెంపి దూరాన పారవేసి మళ్లీ తనఒలంకొద్దీ కౌగలించుకొంటోంది. అర్జునుడు "హా" అంటాడు. అతని నెత్తిమీదా, ముఖంమీదా, చెంపలమీదా, కళ్లమీదా, భుజాలమీదా గబాగబా ముద్దెట్టుకుంటోంది) చెప్పు, రాజా! నిజంగా నాదగ్గిరే వుండి పోతావా? ఆఁ? అఁ? చెప్పను.

అర్జునుడు

ఆ.

ఊర్వశి

(మళ్లీ నలిపేస్తూ) ఏం చేయను, నారాజా, నిన్నేంచేయను నాకు తృప్తిగలగడానికి? [పక్కనున్న ఆసనం అర్జునుడిని కూలేసి ముద్దులు కురిపిస్తూ వూపిరి మెసలకుండా] నారాజా! నాకొండా, నామణీ, నారత్నం, నాప్రాణం, అంతానువ్వే నారాజా [పక్కనమూపోనిచెదరిపోయిన గిరిజాలవేళ్లతో దువ్వుతో] పాపం! నేను దయా కనికరంలేని రాక్షసిని కదమ్మా! ఊర్వశిని అలా ఎంతగానో తలిదండ్రులకి, యీబుచ్చితలకి, యింతదెబ్బ తగిలిందో పాపం. నాయీకాలిని వదిలి, కాల్చి, ఆ కొయికని యీతలకి పోయనా రాజా!వొద్దు. నన్ను కుంటదాన్ని గాచూసి అసహ్యపడతావ్. వొద్దు పోనీ యీతలని యిట్లాపెట్టుకో. ఆబాధంతా పోతోందమ్మా! (అతని తలని తన యెత్తయిన రొమ్మకి గట్టిగా అణగిపొయ్యేటట్టు అదుముకుంటోంది. తన పక్కచేతిని అతని హృదయంమీద అంచి) ఎంత కొట్టుకుంటోంది దమ్మా నీహృదయం! ఎందుకు నారాజా, యింత ఆతురత హృదయభేదన నీకు? నేనుఅన్న కఠినమైన మాటల కోసమా? కావా నామణీ? లేక నేనేమంటానోననా! కాదమ్మా! ఏమంటావమ్మా నిన్ను!

(రెండునిమిషాలు అట్లాగే నిశ్శబ్దం)

ఊర్వశి

నిద్రపోతున్నావా, నాకొండా? బాధపోయిందా? (కళ్లు తెరచి చూస్తున్న అర్జునుడి ముఖంచూసి, పెదిమల్ని వంగి ముద్దెట్టుకుంటోంది) మాట్లాడవెందుకమ్మా? ఏడుస్తావెందుకు? నువ్వట్లా ఏడుస్తే బావుండదు రాజా నాకు. యేడవకు. లే. లేచికూర్చో. (లేపి కూర్చోపెడ్తోంది. లేచి బొమ్మలాగు కూచుంటాడు.) బొమ్మలాగు కూచుంటే నాకు బావుండదు. ఏంకావాలంటే అది తెచ్చిపెడ్తా. ఏంకావాలో చెప్పు. సిగ్గెందుకమ్మా! కావాల్సిందడుగాలి. చెప్పు ఏంకావాలో.

అర్జునుడు

(సగంమూసిన కళ్లతో ఓరగా ఊర్వశిని చూస్తోన్నాడు. మాట్లాడ్డంలేదు. మదించి మత్తుతోవున్న ముఖంలాగుందాముఖం)

ఊర్వశి

(అర్జునుడి పెదిమల్ని తనవేలుతో కదిలిస్తూ కొంటెగా) తపస్సుచేస్తోన్నావటోయి?

అర్జునుడు

(లేచి ఊర్వశిని తనవైపులాక్కొని తన బలమైన చేతుల్తో కట్టేసుకొని ఆమె పెదిమల్ని గాఢంగా ముద్దెట్టుకుంటూ ఆమెలోని మాధుర్యాన్నంతా ఆస్వాదించేస్తోన్నాడు. ఊర్వశి ఆనందంతో కళ్లుమూసుకొని పూర్తిగా అతనికి తన శరీరాన్ని వొప్పగించింది వొక్క నిమిషంతరువాత వొదుల్తాడు.) ఏంచేయను నిన్ను కనపడకుండా నాలో లీనం చేసుకోడానికి?

ఊర్వశి

(అలసటచాత అతనిమీద వొరిగి తలని అతని భుజంమీద ఆనించి) ఎక్కడిదమ్మా ఈ నీచేతులకింత బలం!

అర్జునుడు

(ఇదివరకున్న ప్రణయకళ, మదనమత్తు చప్పున మాయమైనాయి. పశ్చాత్తాపం కప్పేసింది ముఖాన్ని. ఊర్వశిలోకంలో లేనట్టే రెప్పవాల్చకుండా శూన్యంవైపు చూస్తోన్నాడు. ఊర్వశి వునికే తెలీనట్టుంది).

ఊర్వశి

(అతన్ని మెల్లగా ఆసనంమీదకూర్చోపెడ్తోంది. ఊర్వశిని చూస్తాడు. చేతులమధ్య ముఖం దాచుకొని యేడుస్తోన్నాడు.) ఎందుకమ్మా ఏడుస్తావు? ఏమవుతోందో చెప్పు.

అర్జునుడు

(మాట్లాడడు)

ఊర్వశి

చెప్పకుంటే యెట్లాపోతోంది రాజా నీ బాధ!

అర్జునుడు

(తలపైకెత్తి యేడుస్తూ) నాతప్పు క్షమించి తొందరగా నన్ను భూలోకంపెళ్లనీ.

ఊర్వశి

(నవ్వుతూ) వెఱిరాజా! కష్టతూపమైన ఆ భూలోకానికెళ్లి ఏమీయేంచేస్తావమ్మా? ఎప్పుడు చస్తే బావుంటుందో అకష్టాలు భరించడం కన్నా అనుకుంటుంటావు రాత్రింబవళ్లు. ఇంకో మాట నామణీ. నువ్వు ఎన్నోసార్లు యుద్ధ సమయాల్లో "యుద్ధభూమిలో చావాలి. చస్తే స్వర్గం లభిస్తోంది, గంధ లభిస్తోంది." అని కోరుకోలా ఒకార్లు అన్నీ చస్తేయిక్కడికొచ్చి యేంచేసేవాడివమ్మా! ఎందుకిట్లాకుకున్నావు, నారాజా అట్లా? ఇప్పుడు నీకు చావకుండానే స్వర్గంలభిస్తే ఊర్వశి లభిస్తే వదులుకొని మళ్లీ భూలోకం పోతానంటావేం చెప్పు రాజా! అనేకఋషులు వేలయేండ్లు తపస్సు చేయడం యెందుకోసం, ఈ స్వర్గంకోసం కాకపోతే? వాళ్లంత కష్టపడ్డా లభించంది నీకు అనంతంగా తానే లభిస్తుంటే వద్దంటా వెందుకమ్మా?

అర్జునుడు

ఇంద్రుడు నాకు తండ్రికావాలి. నువ్వు ఆయనసభలో వుంటావు. అందుకని నువ్వు నాకు తల్లిసమానురాలివి.

ఊర్వశి

(వచ్చిన కోపాన్ని దిగమ్రింగి ఆలోచించి) అదా నీ అనుమానం! ఇంద్రునిసభలో నృత్యము చేసే మేమంతే హస్తినాపురం రాజసభలో నృత్యముచేసే వేశ్యలమనుకుంటున్నావు నీ మనసుకి. అదితప్పు. కేవలం నృత్యమే మాపని. అందుచేత నువ్వట్లా భావించడం తప్పు. చిన్నవాడివి, అందులో భూలోకంవాడివి కొత్తయీలోకం పరిస్థితులు నీకుబాగా తెలీవమ్మా! ఇహ నీయనుమానం తీరిందా! ఇంకోమాట. ఇంద్రుడిమీద నీకు ఎక్కువ ప్రేమా గౌరవం కదూ? ఊఁ? అందుచేత ఆయనసభలో వుండే వాళ్లంకొట్టే మేమంటేకూడా గౌరవం, విధేయత వుండాలి వున్నాయి కూడాను. కావా! అందుకోసం ఆక్షేపకోసంనేను చెప్పినట్టు వినాలి. అవునా? వాళ్లకోరికకి విరుద్ధంగా చేస్తే తప్పు. పాపం. నరకంలో శిక్షిస్తారు. కాదా నారాజా?

అర్జునుడు

(మాట్లాడడు)

ఊర్వశి

ఎందుకమ్మా మాట్లాడవు? ఇంకా పంతేనా లేమన్నా వుంటే అవును మంచివాడివికదూ! (పెల మువ్వతోంది)

అర్జునుడు

నువ్వేమైనాఅను. నిర్ణయమాత్రం తీర్చలేను.

ఊర్వశి

(కొంచం కోపంగా) ఎందుచేత?

అర్జునుడు

(మాట్లాడడు)

ఊర్వశి

(మరికొంచం కోపంగా) కారణాలేమీ లేవు! ఆఁ! లేకుండా నేనా?

అర్జునుడు

ఊఁ.

ఊర్వశి

(కోపంతో పొంగిపోయి అర్జునుడి మెడలో చెయ్యేసి ద్వారంవైపుకి ఒలంగా గెంటేసి కోపముతో [illegible]) పో. నపుంసకుడా! [illegible] (కోపంతో కూలబడుతోంది)

(అయిపోయింది)

———



కన్యకాపరమేశ్వరీ దేవాలయము

కొన్ని సత్యదూరమైన వింతకేలు

మ.రా.రా శ్రీ "వైశ్యసంఘ సహకారిలకు కృత్తిక–సోదరులారా!

గోలకొండపత్రిక (౨౦ తారీఖు ౧౦౮౦౮ఫ) లో "కన్యకా పరమేశ్వరీ దేవాలయము, యాకత్పురము" అను శీర్షికలో వెలువడిన వ్యాసమును చూచితిమి. ఆ వ్యాసమున–ముఖ్యముగా వ్యాసకులను యన్యాయమునకై వ్రాసిన కొన్ని చాల ప్రకటింపబడినది. కాని వ్యాసము తో పాటు తమపేర్లను, చిరునామాలను ప్రకటించియుండినచో పత్రికా ముఖమున కాక తమకే ఉత్తరముద్వారా జవాబు పంపియుందుము లేదా ఎరిగినవారై యుండినచో స్వయముగా కలిసితిమని కలిగిన సంశయములను నివారణచేసియుందుము. కాని ఆ ప్రకారము చేసియుండనందువలన మేముకూడా గోలకొండ పత్రికయందే ఈ ప్రత్యుత్తరమును ప్రకటించవలసి వచ్చినది. ముందైనను తమ నామధేయములను, తమరే వైశ్యసంఘమునకు వెంబడినారో వానిపేరును, కార్యస్థానముయొక్క వివరములను తెలిపినచో మనలోమనకు పరస్పరసామరస్యము కలుగుటకును, మనము కలిసిమన బాగోగుల నర్చించుకొనుటకును వీలుగానుండెడిలను.

వివ్యాసములోని సంగతులనుగూర్చి మనవిచేయునదేమనగా, కన్యకాపరమేశ్వరీ దేవాలయము (యాకత్పురము) వారు రుద్రంగినరసింహులు అధ్యక్షుడుకాడు, కార్యదర్శి. మిరియాలరామలింగయ్య కార్యదర్శికాడు సహకార్యదర్శి. దేవాలయముయొక్క అదాయవ్యయ ఏభదివేల రూపాయలు అనుటది సరికాదు. దేవాలయమునకు వివాహమంటపము లేదుగనుక అదాయవు నిరాధారమని వ్రాసినసరియే ఉత్సవములు సంవత్సరమునకు విరాళమిచ్చిన రెండు కాక, మూడవది అమ్మవారి జన్మోత్సవము నాడు జరుపబడుచున్నది. ఈ ఉత్సవములకు నవరాత్రులు మొదలగు అన్నిటికి కలిపి సంవత్సరమునకు ఇంచుమించుగా రు ౫౦౦ లు వ్యయమగుచున్నవి. మొత్తము ఆ వ్యయముల లెక్కలు అప్పుడప్పుడు ప్రకటించుచున్నవి. కడసారి శ్రీముఖ సంవత్సర వైశాఖ పాడ్యమి వరకుండిన ద్రవ్యస్థితి యొక్క పట్టి ప్రకటించుట జరిగినది దానిని గూర్చి అప్పటి గోలకొండ పత్రికలోకూడ విమర్శనము వచ్చియున్నది. ప్రత్యేకముగా ఈ కారణములచే "ప్రకటన చేయుటలేదు అనుదోషారోపణ అన్యాయమైనది కావున ఖండనచేయు చున్నాము.

మరి పెద్దల సమావేశములు ౨౦౧ సంవత్సరములనుండి జరుపబడుటలేదనిరి వ్యాసములో సూచించినారు. ఇది సరికాదు. సంవత్సరమునకు రెండుసారులు కుటుంబుల సమావేశము జరుపుచునే యున్నారు. కాని సూచన వచ్చి వహించుట వచ్చినపోవుటవలన ఎక్కువ ప్రచారము కలుగుటలేదు. ఎట్టి సమావేశమైనను గుమాస్తాయున్నవి. అట్టి సమావేశములకు సమావేశాహ్వానించిన రిజిష్టరునందు సంతకములున్నవి.

ముందు వైశ్యసోదరుల ఎదుట మాకు చేసిన సూచనలు చాలావేయుచున్నవి. శ్రద్ధ, ఉత్సాహము స్వయముగా పరిపాలించగలయని, ఇతరస్థలములలో ఉండినచో ఇట్లంటివారు బహునాయకములు కలుగగలవయనియు అభిప్రాయములనేకములు జరిగి, మంచిగల శ్రద్ధవారు కార్యనిర్వాహక సభామంత్రుల కంటే మేము మంచి సహాయ చేయుటవలనయని యుందుము. కాని ఎల్లకాలము అధికారము మాకే యుండవలయునను కాంక్ష లేదు. మీరు సూచించిన విషయములన్నియు మా సభాసదులను సమావేశపరచి ఆలోచించదలచి యున్నాము ఈ విషయమున ముందుసభకు తేదీ ఏర్పాటుచేసి మీకును తెలుపదలచియున్నాము. కాని మీ చిరునామాలు తెలియనిది అవకాశము కాజాలదని మా సంశయముగా నున్నది.

కనుక దయచేసి ముందు తమ అభిప్రాయములను మాకు స్పష్టముగా ఉత్తరములద్వారా గాని ముఖతఃగాని తెలుపప్రార్థన. ఆకారణముననే ప్రస్తుతమున మనకు కలుగవలసినలాభము కలుగజాలదు. ముందు ఏర్పాటు చేయబడుతే దీనతోమును, వైశ్యసోదరుల అభివృద్ధికోరు వారలను దయచేసి పలోద్ధరణమున పాల్గొనవలెనని నమ్ముచున్నాము. పత్రికారూపమున వాదవివాదములు విమర్శనలు చేయుటఎక్కువ, ఉపయోగకరము కాజాలదని మనవిచేయుచు వినయపూర్వకముగను, యథార్థమును సహాయమును కోరుచున్నాము.

దేవాలయ సంబంధమైన లెక్క-పత్రములు మొదలైనవన్నియు మా కార్యస్థానములో అనగా శ్రీ రుద్రంగినరసింహులు ఇంటిలో ఉండును. వీరుగాని మీవలెనే సందేహములు కలవారు సోదరులుగాని ఎప్పటికిపడినను సరే ఉ: ౭ గంటలనుండి పగలు ౧౨ గంటలలోపల దయచేసి సందేహములు తీర్చుకొనవచ్చును. కలసినప్పుడు ఇతరవిషయములన్నియు మనము మాట్లాడుకొని సంఘోద్ధరణప్రయత్నములను పొందుటకు ఉత్సాహముతో ఏర్పాటుతో ఆలోచించుకొందము. పరమేశ్వరుడు మనకు సద్బుద్ధి, సంఘసేవాశక్తి కలిగించుగాక!

ఇట్లు

కార్యదర్శి, రుద్రంగినర్సింహులు గుప్త
సహకార్యదర్శి, మిరియాల రామలింగయ్య


కమ్మేరాకు

మహారాజ రాజశ్రీ
గోలకొండ పత్రికాధిపతులుగారికి–

అయ్యా,

కమ్మేరాకు యనునది దేశీయపదము. అరవమున కమ్మేరాకను వాడుకయున్నది. కమ్మేరాకును, కొరవుగల్ల తమలపాకు యని యర్థము కీనిని బాలింతలకు యెక్కువగా వాడుదురు పెద్ద తిరుపతి మొదలుకొని మదరాసు పైభాగముననే కమ్మేరాకు అనియు, తెనుగున కమ్మేరాకులనియు పిలుతురు. ఇది కొరమెక్కువగానుండును దీనినిగురించి విశేషించి తెలిపికొన గోలకొండవారు పస్తుంటి మిత్రులకోరుచున్నను.

కొండపల్లి గోపాలరావు ఒక్కఫోర్.



అందమైన రబ్బరుముద్రలు
అచ్చుపనులు

సకాలమున సరసమైన ధరలకు చేయబడును. సమాచారాలు పుస్తకము కోరినపంపబడును. జిల్లాలవారు ఆర్డరుతో ౧ రూ అడ్వాన్సు పంపవలెను

వేమిసాగర ముద్రాక్షరశాల,
గౌలీగూడ, హైదరాబాద్ (దక్కను).

శ్రీ నిజాంగారి జన్మోత్సవము
ఖమ్మంమెట్టు సభాభవనమున జరుపబడిన ప్రార్థన

క. ప్రభువా! దక్కను దేవా!
త్రిభువన విజయైక పాల దేవస్తుత్యా
విభవముల నెంచి దలచెద
సభలం దీఖమ్మమందు సాధ్విరస్తుతిగా

క. ఓ యుస్మానలి ఖాను భూ
పా! యుత్సాహ తేజ వైభవంబున మొగలై
దీయుతలక్షణ నైజాం
గా యుర్వి ప్రజలెరుంగు ఘనమౌ ప్రభువా!

ఉ. దక్కను పీఠభూమిపయి దైవసమంబును తండ్రి దాతగా
ప్రొక్కిన ప్రొక్కులందుకొని మొప్ప పడంగను రాజమౌళియై
చిక్కని న్యాయధర్మముల చిత్రస్వరూపము రాష్ట్ర మెల్లెడన్
చక్కని పాలనంబున ప్రసన్నత పుత్రుల క్షేమ మైకొనన్.

సీ. సాధించిరి కొన్ని సరసమౌండిన యన్య
సామ్రాజ్యపాలన స్థలములందు
సాగించిరి కొన్ని సంస్కారముల రాష్ట్ర
ప్రజలహక్కుల శాంతి ప్రమునకు
తీయించిరి కొన్ని తెరువగా ఘనమైన
నీటికసరలమాట నేర్పరించి
వేయించిరి కొన్ని వేడుకసలుపంగ
రైలు మోటారులు బాలునట్లు

గీ. సర్వకార్యప్రవృత్తుల జగ మెరుంగ
సాధనంబున విజయమే సాక్ష్యమిదియ
ధర్మరక్షణ సంస్థాన దర్ప్రతీతి
లోక విదితంబు వరదేశ లోక మెరుగ.

సీ. తగవులు లేకుండ దక్కనునేలు
వర్ధంబు సాగించుచలముచయము
ప్రక్కనిండకు పేరు పరిపాలనను బాసి
ప్రభల నిక్కొనినట్టి ఘలితమునకు
చేతనిల్పుకొనంగ వీరాదు పేరులు
గోరు బాక్కులు పొందంగి కొనుట లేదు
కొన్ని నిమిషాలలో కోట్లద్రవ్యముగూర్చి
సగము వీసాను సాహసంబు

గీ. రాజ! మాకక్ యుక్తిని యుర్వరాగంచె
నిరపాయకాలెండ్లు సుఖముగా నేలుమండి
రాజ్యస్థాపన చాతుర్యము గలంగి
హెచ్చుఘనము ర ప్రజలు.

ఉ. ఇరువదియైదు వర్షము లెంతయొ కీర్తికి కాంతిపోలచ్చ
ఒరపిన యాత్ర ప్రాతఃపుల సేవ్య
ప్రజలు ప్రకటించు గ్రంథమే
విరివిగ లేటతెల్లముగ విశ్వము
కింతేను జెప్పగాని మా
పురమున నాగ్రహస్థిరల పోకడ
సంస్తుతి జాతుకేవిధిగా.

సీ. భూచక్రమున కెల్ల పూజనీయుండైన
నైజాము సత్కీర్తి నరుచెరుంగ
పాలితపౌరుల ప్రభుభక్తి యేగాక
మతసమ్మతిము కీర్తి మహిమజాట
రైతులుద్యోగులు రాష్ట్రి నివాసులు
సంతోషమును జెందు సమయముగను
రానున్న దికముందు రజతోత్సవంబును
కనులారగాంచగ ఖమ్మమునకు

గీ. చిహ్నములుకొన్ని స్థాపింప శ్రేష్ఠమున్న
ప్రభువు సత్కీర్తియుతముగ ప్రజ లెరుంగ
నాంధ్రభూమియు జనులంగ నభిలషించు
గ్రంథప్రకటనబూనిన గౌరవంబు.

సీ. భావమెవ్వేకల ప్రకటింపగానెంచి
నర్థసూక్ష్మంబున వృద్ధిమైతి
ప్రజల మెప్పునుగన్న పద్యగద్యంబులు
పలుస్థలందలి వ్యాసములను
ప్రభువు స్తోత్రంబులు భాషాభిమానంబు
ప్రజలెరుంగగ జాటు పనిగలర
రచియించి యున్నందు రాష్ట్రహితంబగు
గ్రంథంబుమాసెడ ఖమ్మమెరుగ

గీ. ఇట్టిరచనలు గలిపినపట్టి దీని
ప్రభువుజూబిలీ కీర్తి కర్పణ మొసంగి
బాలు రజతోత్సవంబున సభాసౌకర్య
సాయపడగోర వాడ సభాంతరమున

ఉ. ప్రభువును కీర్తి మొక్కి పలు
పద్యములందున స్తోత్రపద్ధతుల్
వ్యవను రక్తిరీయారును సాగర
శ్రీ నగసాక్షంబుగా
యుద్యయప్రతిష్ఠ గూర్చటకు గోవి
కనక నియమించిరట్టి యీ
ప్రభువుల కెవరైనను ప్రస్తుతి
మందుర వదనంబులన్.

"మీర్ ఉస్మానలీ ఖానుమారికి జై"

ఖమ్మంమెట్టు
24-12-44

ఇట్లు
వనం వేంకట నరసింహారావు
'గామాధికారి
గువ్వలగూడెము



స్వతంత్రము — పొందుటకు

దేశభక్త వామననాయకుగారు శాసనసభ సభ్యులుగా వరింపబడిరి

వీరు హైదరాబాదు శాసన నిర్మాణ సభకు అసాధారణ సభాసదులుగా ప్రభుత్వమువారి వలన నియమింపబడి యున్నారు. ౩ అజూరు ౧౩౫౪ నాటి శాసనసభలో వీరు పాల్గొనియున్నారని తెలియుచున్నది

విజ్ఞాన యాత్ర

ఉస్మానియా ట్రైనింగు [బోధనాభ్యాసన] కళాశాల విద్యార్థులు కొందరు కొందరు ప్రొఫెసరుల వెంట, బీదరు, జోగిపేట, నిజాంసాగరు పోచారము, మెదకు మొ॥ ప్రదేశములకు వెళ్లుచున్నారు

ఉస్మానియా సాంకేతిక (టెక్నికల్) విద్యాలయము

ఈ విద్యాలయముయొక్క వార్షిక బహుమాన ప్రదానసభ ౧౨ అక్టోబరు [శనివారము] నాడు ఉదయము ౧౧౪ గంటలకు జరుగును. నవాబ్ సర్ హైదర్ నవాజు జంగుగారధ్యక్షత వహించెదరు.

ఆడిటర్లు

సదరు మహాసభ సర్కారు ఆలీవారి లెక్కల పరిశీలించుటకు మ. అబ్దుర్రజాకు సా॥ ఖాజా మొఈనుద్దీను సా॥ గార్లు ఆడిటర్లుగా నియమించబడినారు.

కుష్ఠువ్యాధి

రా మంది డాక్టరులను వైద్య శాఖవారు కుష్ఠువ్యాధి వివరముల పరిశోధనకై డిచపల్లి పంపుచున్నారు. వీరు ౧ అజూరు ౧౩౫౪ ఫసలి నుండి వెళ్లుచున్నారు.

యల్. యం.

వైద్య సంస్థను ఈ పరీక్షలో చేరుటకు ప్రతి సంవత్సరమువలెనే ఈ సంవత్సరము కూడ ముగ్గురిని వైద్యశాఖవారు మద్రాసు పంపుచున్నారు.

మహమ్మద్ తొగ్లకును గూర్చి ప్రశంస

గుల్బర్గాలో సభ

౧౪ అజూరు నాడు ఇచ్చట గొప్పసభ స్థానిక ఉస్మానియా కాలేజియొక్క చారిత్రిక శాఖ పక్షమున జరిగినది. అనేకులు అందులు వచ్చిరి. మహమ్మదు తుగ్లకువిషయమున చరిత్రకారులు వ్రాసిన అంశములు అతని మూఢత్వ విషయమును గురించినవి అబద్ధమని ఉపన్యాసకులు ఉపన్యసించి, అతడు చాల ప్రజ్ఞావంతుడని నిరూపించిరి. మ. ఘ. వ. ప్రభువుగారు అలిగర్ లోని మహమ్మదీయ విశ్వవిద్యాలయమునకు చాన్సెలరుగా నుండుట కంగీకరించుటవలన శ్రీవారు, హిందూదేశములోని లక్షల్ల మహమ్మదీయులు చాలకాలమునుండికోరినకోరికను నెరవేర్చిరనియు, వారందరును, వారి భావి వ్యత్సంతానములును శ్రీవారిని కృతజ్ఞతా పూర్వకముగా స్మరింతురనియు ఉపన్యసించిరి.

రజతోత్సవ ధని

ఈ నిధికి వాలంటీర్లు అందజేస్తున్న ఆను వర్తకసంఘముగారు రెండువందల యాభై రూపాయల విరాళమిచ్చిరి.

పిల్లలకు నల్లమందు వేయకూడదు

కొత్వాలు బల్దియా గస్తీ

మన నగరమున చిన్న పిల్లలకు కొన్ని వ్యాధులు రాకుండుటకై నల్లమందు వేయు అలవాటుకలదు. మోతాదు కొంచెము హెచ్చినచో వారికపాయము అయి ఎందరో చనిపోయినట్లు నగరము కొత్వాలుగారికి సమాచారములు వచ్చినవి కనుక జనుల నీవిషయమున హెచ్చరించుచు కొత్వాలుద్వారా ఒక గస్తీ జారీచేసినారు.

పశువైద్యశాల, సీతారాంపేట

ఇచ్చట ఒక మంచిజాతి దేవనీ యెద్దుఉంచబడినది పశుజాతి వృద్ధికై యిది ఉద్దేశింపబడినది. కావలసినవారు వైద్య శాఖాధికారిగారికి వ్రాసి ఉపయోగించుకొన వచ్చును. [ప్రభుత్వ ప్రచురణశాఖ].

మాజికులాంతరు ఉపన్యాసములు

[ప్లేగు] వైద్యశాఖవారు ఈక్రింది ప్రదేశములలో ఈ విషయమున ఏర్పాటులు చేయుచున్నారు. కనుక జనులు వెళ్లి లాభము పొందవలయును. ఉపన్యాసములలో ప్లేగునుండి తప్పించుకొను మార్గములు బోధింపబడును –

కందస్వామిసందు	3	అజూరు	సినిమా
అడిగిమెట్టు	౪	,,	మే.లాం.
బేరూర్ యాకూత్పురా		,,	సినిమా
మూదుబావిలీ	౯	,,	,,
మాలాలి	౧౦	,,	,,
లాలుదర్వాజా	౧౧	,,	,,
మహారాజుగంజు	౧౩	,,	,,
మొజంజాహి	౧౫	,,	మే.లాం
బుద్వేలు	౧౭	,,	,,
ధూలిపేట	౨౩	,,	,,
లింగోజిగూడెము	౨౫	,,	,,
ఛత్తాబజారు	౨౭	,,	,,
కాచిగూడా	30	,,	,,

ప్రత్యేక ఉద్యోగుల యేర్పాటులు

జూబిలీ ఉత్సవముల కొరకై కొందరు ఉద్యోగులు అరాయిష్ మెద్ద [నగరాభివృద్ధిశాఖ] దాని కొరకు తాత్కాలికముగా ఏర్పరుపబడియున్నారు.

గ్రంథాలయ స్థాపన యత్నము

(విలేఖరి)

అత్మకూర్ యెల్లారెడ్డి ౨౫-౧౨-౧౩౫౪ ఫ.

కాలస్థితి

గ్రామపరిస్థితులు ఎక్కడగా నున్నవి యేవిధమైన ఉపద్రవములు లేక జనులు సుఖముగనున్నారు. మఖకార్తెలో గొప్ప వర్షములు కురిసినవి. ఇక్కడి పెద్దచెరువు మరమ్మతు దశయందుండుటచే చెరువులో నీరు నిలుపుట కవకాశము లేకుండెను నిన్న సోమవారము సాయంత్రము నాలుగు గంటలకు బతుకమ్మల పూరెంపుజరిగెను. హిందూ యువతులందరు నవీన వస్త్రభూషణాలంకృతులై బతుకమ్మలను ధరించిరి. దిడి ప్రదక్షిణములు సలిపిరి. కృష్ణునితో రెండుదినములనుండి పుష్పముల సమర్పణ బతుకమ్మలయందు లక్ష్మీవ్రతములను వెల్లడించిరి

గ్రంథాలయము

ఇక్కడి పాఠశాల సమీపమున గ్రంథాలయము నిర్మింపవలచిరి తెలా కార్యనిర్వాహకులోచనకై ఒకమాసిక వారము ఏయమున యెంమిదిఘంటలకు ఒలువరు విద్యార్థులు సమావేశమై శ్రీయుత వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతక్రింద నొకచిన్నసభ పాఠశాలలో జరిపి బాలురచే విద్యార్థులు గురించి ఉపన్యాసములు చదివింపబడెను. శ్రీయుత మార్కెండయ్యగారు మొహియొద్దీన్ సాహెబు సహోపాధ్యాయులుగారు గ్రంథాలయమును గురించి ఉపన్యసించుచు తమతమ శక్తికొలది సహాయము చేయుచున్ని దాకు ప్రోత్సహించిరి, సదరయు శ్రీయుత మార్కెండేయ లీసా॥ ప్రధానోపాధ్యాయులుగారు కూడ వైపిన యమునను తోడ్పడుటకు ప్రోత్సహించిరి. సభికులందరు తోడ్పడగలమని వాగ్దానముచేసిరి,

పాఠశాల ప్రధాన, ద్వితీయ, తృతీయోపాధ్యాయులు కలిసి రూ ౩-౨-౦లను, పట్వారిగారు ప్రధానోపాధ్యాయుని వలెనే రూ ౧-౨-౦లను ఇద్దరుకలిసి చెరి రూ ౨-౦ లను తక్కిన మరికొందరు యిట్లు మొత్తము రూ ౧౧-౨ లు సమకూరినవి.

మతశాఖ కార్యదర్శి

ఈ పదవిలో ఎప్పటివలెనే నవాబ్ అఖ్తర్ యార్జంగుగారు పనిచేయు చుందురని తెలియుచున్నది.

గ్రంథాలయ పోషణము

(స్వకీయ విలేఖరి)

శంకరంపేట —25-12-44

ఈయూరిలో గ్రంథాలయము ప్రారంభింపబడినకాలమునుండియు, ఈయూరు పల్లెకోసారకులకు పరిచితమైనదగుచున్నది. మహాఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువరేణ్యుని రజతోత్సవముకొరకై నిధికి సంస్థాపకు అహాశ్యర్యగారి యాజ్ఞపైన మాలీసపటేలుగారు యినాందారులవలన ౧౦౦ రూపాయలు ఇనాంగలవారికి రే ౧ కి ౧౦-౦-౦ వంతున వసూలుచేసినారు, ఇంకనువసూలు చేయుచున్నారు. క్వార్టా భూకంపమును నిమిత్తమైనను యథాయధముగ సహాయమొనర్చిరి.

గ్రామసాహుకార్లు ప్రతిసంవత్సరము శ్రావణమాసమున పురాణము చెప్పించి రమారమి ౩౦ రూపాయలకు చాల కాలమునుండి చందానూలుచేసి యిచ్చుచుండిరి ఈసంవత్సరము బి. వి. రాజేశ్వర సింగుగారి ప్రోత్సాహము వలన మెజిస్ట్రేటు గ్రామపెద్దల సహాయమువలను శ్రీరామచంద్ర సంస్కృతాంధ్ర గ్రంథాలయమును పేర నొకసంస్థ నేర్పాటుచేసిరి. గ్రంథాలయాధ్యక్షులగు అనంతరామశాస్త్రి, నరసింహశాస్త్రి గార్లు విద్యార్థి పి. లింగయ్యశాస్త్రి గారు శ్రమయని తలంపక పురాణకాలక్షేపమువలన లభించినదాయమును గ్రంథాలయమున కొసంగదలంచి గ్రంథాలయభవనమునందే పురాణము చెప్పుచున్నారు. పురాణమునకు లభించినాదాయము గ్రంథాలయమునకే యిచ్చుచున్నందున గ్రామస్థులు పూర్వముకంటె యెక్కువగా చందాలిచ్చి గ్రంథాలయమునకు సహాయపడుదురుగాక!

ప్రకటన

A

మహారాజశ్రీ బందరు డి॥ మునసబు కోర్టువారి సముఖమునకు

S 474 / ౪౪ 2 A 3219 / 34

Between

సికోల్కా తారామయ్య — వాది

1 వేదాంతం వెంకటనారాయణ
3 విశ్వనాథ గోపాల్ రావుగారి భార్య రుక్మిణీబాయమ్మ దొరసానిగారు } ప్రతివాదులు

ఈదావాలో ఫయిసల్ డిక్రినిమిత్తం వాదిదాఖలుచేసిన యిాపిటిషన్ పయిని యిాప్రతివాదులు నోటీసు నిమిత్యాం 25-10-35 కి వాయిదా అయివున్నది- అందుకు ఏమయినా ఆక్షేపణలు వున్న యెడల వాయిదారోజున కోర్టుకుహాజరు అయి కోర్టువారితో మనవిచేసుకోవలెను లేనియెడల యక్స్‌పార్టీ చేయుదురు.

వారణాశి వెంకటకృష్ణ సుబ్రహ్మణ్యం ప్లీడరు

సీతారాం ప్రైవేటు యిన్స్టిట్యూటు

6518. వెంకటేశ్వర గుడివీధి, సికింద్రాబాదు. మెట్రిక్యులేషన్ స్కూలు, ఇంగ్లీషు, అరబము, తెలుగు, ఉర్దూ మొదలగు భాషలు నవీన మార్గపద్ధతులలో త్వరగా నేర్పబడును. ఫీజు స్వల్పము. అర్జీపెట్టి నిశ్చయము.



గోలకొండ పత్రిక

యువ సం॥ ఆశ్వయుజ శు॥ ౧౪

గు రు వా ర ము

కోత్వాలీ బల్దా నివేదిక

౧౩౪౨ ఫ.

మ॥ ఘ॥ న॥ నిజాము ప్రభుత్వమువారి రక్షకశాఖ (సిరష్తె కోత్వాలి) లో రెండు విభాగములు కలవు. (౧) కోత్వాలీ బల్దా (నగరరక్షక శాఖ), (౨) కోత్వాలీ అజ్లా (జిల్లాలరక్షకశాఖ). ఈ రెంటిలో మొదటిదాని యొక్క పరిపాలనా నివేదిక ౧౩౪౨ ఫసలీది విమర్శనార్థము మా కార్యాలయమునకు పంపబడినది. ఇట్టినివేదికనంపి, నగరము యొక్క రక్షకశాఖాపాలనము నుగూర్చి అభిప్రాయము లొసగు నవకాశమొసగినందుకు ప్రభుత్వము వారు నంస్తుత్యులు.

నివేదికకాలము గడచి రెండు వత్సరములు పూర్తి కావచ్చెను. ఈ సందర్భమున అప్పటి పరిపాలనము ను గూర్చిన విమర్శ అంత యుపయోగకరము కాజాలదని మా సంశయము. ఏలయన, ఈ మధ్య గడచిన రెండేండ్లలో ఎన్నియో మార్పులు జరిగి యుండవచ్చును కదా. అయినను, నిజాంరాష్ట్రము లోని ఆంధ్ర పౌరుల యుపయోగము కొరకు ఇందు లోని యంశములు వెలువరుచుటకూడ అవసరమే యని తలంచి యట్లు చేయుచున్నాము.

ఈనివేదికకాలమున నగరపుకోత్వాలు పదవి నలంకరించి యుండినవారు విఖ్యాతాంధ్ర మహాశయులగు రాజా బహాదరు వేంకటరామారెడ్డి, ఓ. బి. ఇ గారు. వనువారి పేరిటనే యీ నివేదిక వెలువడినది. నివేదికను పరిశీలించుచు మన ప్రభుత్వమువారు శ్రీ రాజా బహదురుగారి ఉత్తమ పరిపాలనా సామర్థ్యమును ప్రకటించి యున్నారు.

రెండు ముఖ్యాంశములు

నివేదికా సంవత్సరము (౧౩౪౨ ఫ) లో జరిగిన రెండు ముఖ్య విషయములు నివేదికయందు వివరింపబడినవి. మొదటిది హైదరాబాదు నగరము లో కొంత భాగము "రెసిడెన్సి బజారులు" అనునది పూర్వము ఇంగ్లీషు పరిపాలనమ్ముక్రింద నుండెను కదా. అది మ॥ ఘ॥ వ॥ ప్రభువుగారి పాలనక్రిందకు మరల వచ్చినది. ఈసంవత్సరము నవంబరు మొదటివాడు ఈ నగరభాగము నగరపు కోత్వాలుగారికి రెసిడెన్సి అధికారులవలన అప్పగింపబడినది. రెండవది మ॥ ఘ॥ వ॥ నిజాముప్రభువుగారి రాష్ట్రములో నుండు పౌరులకు ఆయుధములను ఉంచుకొను విషయమున ఇంతకుపూర్వము ఎట్టి నిర్బంధములును లేకుండెను. అనగా బ్రిటిషు ఇండియాలో ఆయుధము లుంచుకొనువారిపైనుండిన నిర్బంధములు మన దేశీయులకు లేకయుండినవి. కాని ఈ సంవత్సరము న ౧౫ మిహరేవరు తారీఖున "ఆయుధనియమావళి" (ఖవాయదె అస్లహా) అనునది అమలులోనికి వచ్చినది. దీనివలన బ్రిటిషుఇండియాలో నింతటివి కాకపోయినను, కొన్ని నిబంధనలు ఏర్పడి పౌరుల కనివరకుండు స్వాతంత్ర్యము కొంతవరకు సన్నగిల్లినవి. ఇవి రెండు తప్ప తక్కినవిషయములలో ఎప్పటివలెనే పనిజరుగుచు, నత్పరిపాలనము వ్యాపించుచు వచ్చినది. అనగా ఈ రెండే అసాధారణ విషయములని మా యభిప్రాయము.

డ్రెస్సు

పోలీసు ఉద్యోగుల ఉడుపులలో మార్పు కలుగలేదు. ఎప్పటివలెనే, ఈ సంవత్సరము కూడ, బొంబాయిలోని స్పెన్సరు కంపెనీనుండి కొనబడినవి. "స్పెన్సరు కంపెనీవారి బట్ట గట్టిదిగను, పక్కారంగు కలదిగను ఉండును. అందువలననే వారినుండి ఈ బట్ట కొనబడుచున్నదని తెలియుచున్నది. డ్రెస్సులకోసము ఖర్చైన సైకము యొక్క మొత్తము సంవత్సరములో ౧౫౯వేల ౭౬౨ రూపాయలపై చిల్లరఅని చూపబడినది. (పుట. ౭౪.) మన రాజ్యములోని మిల్లులుగాని పనివాండ్రుగానిఇట్టి "గట్టిదియు, పక్కారంగు కలదియు"నగు బట్టను సిద్ధముచేసియుండినచో ఈసలుబడియైన వేల ద్రవ్యము మన దేశీయులకే దక్కియుండును.

కొన్ని నేరములు పోలీసు వారు పట్టుకొనవగిన దనిబ్రిటిషు యిండియా ఖానూనులో వివరింపబడినవి. కాని అవి మనరాజ్యపు ఖానూనులలో అట్టివిగా నిర్ణయించబడనందున, ప్రజలకు ద్రవ్యనష్టి మెక్కువ యగుచున్నదని రిపోర్టులో కలదు; ఉదాహరణార్థము, ద్రవ్యాపహారణ (ఖియానతు ముజినానా) నేరముల జాబితాను పోలీసువారు పట్టగూడదు. సాధారణముగా కంసాలులు, చాకలివాడు, మొ: వాండ్లు మొదలగు వృత్తులవారు వస్తువుల నపహరించు అలవాటు కలిగియున్నారు. ముఖ్యముగా కంసాలివారు వేలకొలది రూపాయల వస్తువుల తీసికొని పరారి చిత్తగించుచున్నారు. ఇట్టి అభియోగము లలో నేరస్థులకు శిక్షవిధించినను నష్టద్రవ్యము దొరకదు, కనుక నష్టము జనులకుతప్పదు. కనుక ఇట్టినేరములనుకూడ పోలీసువారు పట్టదగిన నేరములలో చేర్చిన మంచిదని సూచింపబడినది. ఈవిషయము శాసనసభలో ప్రవేశపెట్టబడినది. (ఈ సవరణ ఫౌజ్దారీ జాబితాలో తరువాత జరిగినది. సవరణ ఖానూను ౨౭ అస్ఫందారు ౧౩౪౩ ఫసలీ నాడు మ॥ ఘ॥ వ॥ ప్రభువుగారి అంగీకారము పొందినది.)

ఇటలీ అబిసీనియాల యుద్ధము ఘోరముగ జరుగుచున్నది

ఇటలీజాతిసమితి కౌన్సిలుచే బహిష్కరించబడినది

ఇటలీ అబిసీనియాల వివాదముయొక్క పుట్టుపూర్వోత్తరములను విచారించి యేదేశ ప్రభుత్వము దోషియో నిర్ధారణచేసి తదనుగుణముగ వివాదపరిష్కారమును సూచించుటకై జాతిసమితిచే నియుక్తమై ౧౩ మంది సభ్యులు గల కమిటీవారు తమపని ప్రారంభించి ముగించకపూర్వమే ఇటలీ అబిసీనియా రాజ్యము యుద్ధమునకు దిగెను.

యుద్ధప్రారంభముయొక్క మొట్టమొదటి సూచన అక్టోబరు ౨వ తేది కనబడెను. ఆనాడు జాతిసమితి కార్యదర్శి కార్యాలయమునకు అబిసీనియా రాజ్యపు చక్రవర్తినుండి ఒక టెలిగ్రాము వచ్చెను. ఇటలీ సేనలు ఆరాజ్యమందలి ఔర్సా మండలములోని మౌంట్ మూసాలికి దక్షిణమునుండు ఆరాజ్యపు సరిహద్దును అక్రమించుకొని దానినిదాటి రాజ్యములో ప్రవేశించినవని ఆటెలిగ్రాములో నుండెను. ఆటెలిగ్రాము వెంటనే జాతిసమితి సభ్యులగు ప్రభుత్వములకును జాతిసమితి కౌన్సిలుకును తెలియజేయబడెను. జనీవాలో చేరియున్న వివిధ ప్రభుత్వసభ్యులును యిటలీ అబిసీనియాల యుద్ధము మొదలైనందుకు యిది సూచనరాయని అనుకొనిరి.

అక్టోబరు మూడవ తేదినాడు ఇటలీనుండి ఒకలేఖయు అబిసీనియానుండి ఒకలేఖయు జాతిసమితికి అందజేయబడినవి. ఆటెలిగ్రాములో ఇటలీసేనలు ఆడోవానగరముపైనను అడిగ్రాటు నగరముపైనను బాంబులు వేసినట్లును, అనేకులు శిశువులు, స్త్రీలు మొదలగుజనము అధికముగా యీబాంబులకు గురియైనట్లనియు, అనేకము గాయపడినట్లు పడెననియు గలదు. ఈవార్త అబిసీనియా చక్రవర్తి కి ఆప్రాంతపు సేనాధికారియగు రాస్ సీయుం గారినుండి వచ్చిన టెలిగ్రాముచే తెలిసెనట. ఆ గేము మండలములో యుద్ధము జరుగుచున్నట్లు జాబులో స్పష్టపరచబడెను.

ఇటలీనుండి వచ్చినజాబులోను యుద్ధము ప్రారంభించబడినట్లే సూచనయుండెను. కాని యిటలీ తనచర్యను సమర్థించుకొనెను. కొన్ని రోజులుగా అబిసీనియా జాతీయులు యిటలీపై కయ్యమునకు కాలుదువ్వుచు ఆఫ్రికాలోనుండు యిటలీకాలనీలపై దాడివెడలు చున్నారనియు, సెప్టెంబరు ౨౮వ తేదినాడు అబిసీనియా చక్రవర్తి తనరాజ్యములో నందరను సేనలో చేరవలసినదిగ ఆజ్ఞాపించుటచే ఆఫ్రికా కాలనీలలోని యిటలీసేనలకు చాలభయంకరమైన పరిస్థితి యేర్పడినదనియు, అందుచే యిటలీ ప్రభుత్వము యిరిత్రియాలోని ఉన్నత సైనికాధికారికి ముందుగా నైకొనదగిన చర్యగైకొనుటకు ఆజ్ఞనిచ్చెననియు జాబులో గలదు.

ఈరెండుజాబులను జాతిసమితి సభ్యులగు వివిధప్రభుత్వములకును, జాతిసమితికౌన్సిలుకును తెలియజేయబడెను. తర్వాత జాతిసమితి సెక్రటరీజనరల్ (ప్రధానకార్యదర్శి) గారు శనివారము ఉదయము ౧౦ ½ గంటలకు జాతిసమితి సమావేశము కావలయుననిరి.

ఆదే అక్టోబరు ౩వ తేది మధ్యాహ్నము మరియొక టెలిగ్రాము అబిసీనియా ముఖ్యపట్టణమగు ఆడిస్ అబాబానుంచి జనీవాకురాగా జాతిసమితి సభ్యులగు ప్రభుత్వములకును, జాతిసమితికౌన్సిలుకును అందలివిషయములు తెలియజేయబడినవి. అక్టోబరు ౩వ తేది ఉదయమునాలుగు ఇటలీ సైనికవిమానములు ఆడోవా నగరముపై బాంబులు వేసినవనియు, మొదటిబాం

నేరముల వివరము

ఈ నివేదిక సస్సరమున జరిగిన నేరములు ఈక్రింద తెల్పబడుచున్నవి.

౧. సఫాయీ జాబితా నేరములు ౧౦౪౯. గతవత్సరమున వీని సంఖ్య ౧౪౫౬ ఉండెను. మొదటివానిలో ౨ తప్ప తక్కినవన్నియు రుజువైనవి. నూటికి ౯౯లో గెలుపు పోలీసువారిది. జుర్మానావలన వీనిలోవచ్చిన ద్రవ్యము రు ౮౬౪-౬-౦. ఇట్టినేరములలో ౧౫౦ పాయికిందు తక్కువ జుర్మానా చేయుటకై నూతన పోలీసువారి సూచన. నాని ఆర్థిక మాంద్యమువల్ల ఈ దినములలో ఇట్టి నేరములు చేయు పేదసాదలను ఎక్కువగా బాధించవలదని మా యభిప్రాయము.

౨. తక్కిన విధములగు నేరములు ౨౫౯౫. గత వత్సరమున వీనిసంఖ్య ౨౬౫౦. మొదటివానిలో చాలాను అయినవి ౨౦౩౧. గతవత్సరపువి నిలిచియుండినవి ౯౧. మొత్తము విచారింపబడినవి ౨౧౨౨. తీర్పుఅయినవి ౨౦౫౪. పీసెలోసుబాతుఅయినవి ౧౬౩౬. రాజీనామా అయినవి ౧౯౫. ఫిర్యాదుచేసినవారు వదలుకొన్నవి ౭౨. వచ్చిపోయినందున లేక పారిపోయినందున నదులుకొన్నవి ౭. భారజు అయినవి ౧౪౪౦ మొత్తము ౨౦౫౪. కొంటు నవారికి ౨ పై చిల్లర.

నష్ట ద్రవ్య లాభము

అనగా దొంగిలించబడిన సొత్తులో దొరికినది ఎంత?

నేరములు	పోయినసొత్తు	దొరికినది	నూటికెంత
దోపిడి	రు: ౫౧౪-౧-౦	రు. ౧౫-౯-౦	౫
కన్నము వేయుట మొ॥	,, ౫౫౭౪౮-౮-౭	,, ౧౯౭౩౧-౪-౬	౩౫
పసిపిల్లల సొమ్ము దొంగిలించుట	,, ౪౧-౨-౦	,, ౨౯-౨-౦	౭౦
ద్రవ్యాపహారణము	,, ౩౭౩౯-౫-౦	,, ౩౬౨౦-౫-౦	౯౬

పై నాల్గువిధములగు నేరములలోను పచ్చినద్రవ్యమును కలిపి చూచినచో నగటు నూటికి మూడవవంతు మాత్రము హక్కుదారులకు తిరుగ లభించినది! రాజధానినగరములో జరుగు నేరముల సంగతి ఇట్లుండ పల్లెటూళ్లలో జరుగు దొంగతనములలో యజమానులకు తిరుగవచ్చు ద్రవ్యము ఎంతయుండునో కదా? ప్రభుత్వము వారేమి చేయగలరు? శక్తికొలది సాధించి యిచ్చుచున్నారు. దొంగలనిదానికి వారుమాత్రమేమి చేయవలసినదేమి?

వారిపై క్రైస్తవ గుర్తుగల ఆస్పత్రిపై బడినవనియు, ౧౨ గంటలలోపల మరలరెండు విమానములనుండి బాంబులువేసిరనియు, తెలిగ్రాములలో గలదు.

అక్టోబరు ౭ వ తేదినాడు ఇటలీకి అడిగ్రాట్ నగరము స్వాధీనమయ్యెను. ఇటలీవారి సోమాలి లాండునుండి అబిసీనియా దక్షిణమున నున్న ఆగడన్ జిల్లాలోనికి ఇటలీ సైనికులు వచ్చుచుండిరి. గొప్పయుద్ధములో ౨౦౦౦ మంది అబిసీనియన్లు మరణించిరి. అబిసీనియా సేనలు అడోవానగరమును వదలుటెవిస్కా నమండి విక్టరియా ప్రాంతాలలో కొన్ని నగరములను స్వాధీనపరచుకొనిరట.

అబిసీనియా సరిహద్దులందున్న నగెలంవెంగు నానగరములను యిటలీ సేనలు స్వాధీనపరచు కొనినవి.

అక్టోబరు ౬ వ తేది ౧౧-౩౦ గంటలకు ఇటలీసేనలు గెర్నెవో వినగరమును. ఉదయం ౧౧౪౫౦ లకు అడోవానగరమును ప్రవేశించినవి.

౫ వ తేది సాయంకాలము జాతిసమితి కౌన్సిలు సమావేశమై ౧౪ రాజ్యముల ప్రతినిధులను ఒక ఉపసంఘముగా నేర్పరచి యిటలీ అబిసీనియాల సందేశములగూర్చి ఆలోచించి తీర్మానించుటకు ఆదేశించెను. ఉపసంఘము ౬ వ తేదీ మధ్యాహ్నము ఇటలీదేశము జాతిసమితి నిబంధనల నుల్లంఘించి యుద్ధమొనర్చెనని నిర్ణయముగావించెను.

అక్టోబరు ౭ వ తేది సమితికౌన్సిలు సభచేసి యిటలీ దేశప్పుని ఆక్షేపించి యిటలీని జాతిసమితినుండి తొలగించ తీర్మానించిరి.

గుత్తేదారుకు ఇనాం

నిజామాబాదు నగరము మొదలైనపనుల గుత్తలను సమర్థతతో నిర్వహించిన హాజీమహబూబు సాహెబుగారికి సర్కారువారు మామిడిచెట్ల తోటను ఇనాముగా అనుగ్రహించినారు.

ప్రకృతి శాస్త్రగ్రంథములు

సుబోధముగా ఉర్దూభాషలో ప్రకృతిశాస్త్ర విషయముల రచించుటకు మనదేశములో నొకసంస్థ ఏర్పడినదనియు వారొక గ్రంథాలయమును స్థాపించిరనియు, వారిలోని మొదటి పుస్తకము "రేడియో" ను గురించినదనియు తెలియుచున్నది. ఇట్టిగ్రంథములను భాషాంతరీకరించి తెనుగున ప్రకటించినచో నిజాంరాష్ట్రాంధ్రుల విజ్ఞానవ్యాప్తికి తోడ్పడగలదు.

ఉస్మానియా మహిళా విద్యాశాల ప్రొఫెసరు

శ్రీమతి రాజమ్మగారు ౧ అక్టోబరు ౧౯౩౫ నుండి తమ ఉద్యోగపు చార్జి పుచ్చుకొనిరి.

డాక్టరు రుస్తుంయార్జంగు

కర్నూలు అను పేర ప్రసిద్ధులగు నీ డాక్టరుగారు వాలే వ్యాధిగ్రస్తులైయున్నారు.

డాక్టర్ల ఢిల్లీ ప్రయాణము

కుష్టురోగ చికిత్సావిధానము నభ్యసించుటకై కొందరు డాక్టర్లు ఢిల్లీకి ౧ అక్టోబరు నుండి వెళ్లిరి.

మదద్గారు మొహతమీం

శ్రీయుత నరసింహాచార్యులుగారు మహబూబునగరము జిల్లాపోలీసు మొహతమీం మదద్గారుగా ఔరంగాబాదు జిల్లానుండి బదిలీచేయబడినారు. పూర్వము వీరు సి. ఐ. డీ. శాఖలో నధికారిగానుండిరి. నిజాంరాష్ట్రాంధ్రజిల్లాలలో జరిగిన గొప్పసభలకు వీరు ప్రభుత్వపక్షమున హాజరు చేయుచుండిరి. కనుక వీరు ఆంధ్రులకు చిరపరిచితులు.

"కిర్లోస్కర్"

కల్టివేటర్ల ఉపకార్ల్మకేటర్ల

నుపయోగించి

లేవకలసిగ ప్రోత్సాహము వ్యాపారములో

ముందంజ వేయుము

వందలకొలది జనులుపయోగించి తృప్తి పొందిరి

వివరములు, చేతిపనిముట్లయొక్క వివరములిచ్చు బొమ్మల కేటలాగు కోరినచో సంతోషముగా పంపబడును.

కిర్లోస్కర్ బ్రదర్స్, లిమిటెడ్, కిర్లోస్కర్వాడి.

నిలువయుంచువారు:- **పాట్నీ అండు కో,** సికింద్రాబాదు.

ఉచితసలహా! ఖగరత్న సంక్షిప్త ఉచిత సలహా!

ఇ. ఎస్. గోపన్

నాడీపరీక్ష నిపుణులు

మీనాడిని పరీక్షించి, మీకాశ్చర్యమును కలిగించునట్లు మీరేయున్న వ్యాధిని వెంటనే చెప్పగల సామర్థ్యము గలవారు గుణమునిచ్చుటకు స్వామి.

మధుమేహము, పక్షవాతము, కీళ్ళవాతము, సుఖజాడ్యములు, శ్వాసకాసము, క్షయము, మూలము, గుల్మము, ఋతుజాడ్యములు, వంధ్యాత్వము, కుదర్చ యితరులచే వదలివేయబడిన చిక్కువ్యాధులు పూర్తిగా బాగుచేయుదురు.

హైదరాబాదులో 5 రోజులు	సికింద్రాబాదులో 5 రోజులు
1935 సం॥ అక్టోబరు 10 వ తేది మొదలు 14 వ తేదివరకు	1935 సం॥ అక్టోబరు 15 వ తేది మొదలు 19 వ తేదివరకు
విక్టోరియా హోటలు, రెసిడెన్సీరోడ్డు	పెలేస్ హోటలు పెవేదు

సలహాకాలములు:— ఉదయము 8 ఘంటలు మొదలు 11 ఘంటలవరకు; సాయంత్రం 3 ఘంటలు మొదలు 6 ఘంటలవరకు

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి, నజీవత్వమునకు నుపయోగించుడు.

టమిల్ నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్, మదరాసు.

వెస్టెండుటాకీసులో

అక్టోబరు 9 బుధవారము నుంచి 11 శుక్రవారము వరకు

అత్యద్భుతమగు నృత్యము, గానములతో గూడిన

డాన్సింగ్ లేడీ

నటీనటులు

జోన్ క్రాఫర్డు
క్లార్కు గాబుల్
టెడ్ హీయలీ

నవ్వు చూపు వచ్చు ది! అత్యద్భుత చిత్రము!!

అక్టోబరు 12 శనివారము నుండి.

జీనెట్ మాక్డోనాల్డు నెల్సన్ ఎడ్డీలు

నటించిన

నాటి మారీటా

రాయల్ టాకీసులో

ఖయిస్తూను నడుచుచున్నది! చూచి ఆనందింపుడు!!

హంటర్ వాలి

నవ్వుచున్నది! లేచి గమనింపుడు!!

బాలహత్య — ఖూనేనాహక్

కృష్ణాటాకీసులో

ప్రదర్శింపబడుచున్నది!

హరిశ్చంద్ర

రాబోవుచున్నది! శనివారము 12 నుండి:

న్యూథియేటర్సు వారి

చండీదాస్

ప్రభువరేణ్యుని జన్మోత్సవములు

[స్వ. వి.]

మంథెన: ౨౬-౧౨-౧౩౪౪

ప్రభువుగారి జన్మ దినోత్సవము

౨౪-౧౨-౧౩౪౪ నాడు శ్రీ ప్రభువుగారి జన్మదినోత్సవ మత్యంతోత్సాహములో జరుపబడినది. పూర్వపు మున్సిపుకచ్చేరీ వద్దనుండి "షాహె ఉస్మాన్ జిందాబాద్" అను కేకలతో నూరేగింపు బయలుదేరి క్రొత్త తహసీలుకచ్చేరికి చేరెను.

అచట స్థానికాధికారులు, గ్రామస్థులు, వీరలునిలచి నిజాం రాష్ట్ర పతాకమునకు వందనమునర్పించిరి. స్థానిక పోలీసులు "గార్డ్ ఆఫ్ ఆనర్" నొసంగిరి.

సాయంకాలము మూడు గంటలనుండి మాధ్యమిక పాఠశాలయొక్క మైదానమునందు ఖేలనములు జరుపబడెను. అధికారులు, అనధికారులు కలిసి ఆడిన "మ్యూజికల్ చేర్స్" అను నాటయు, అధికారిక లోకల్ పుర ఉపాధ్యాయు లోకల్ పుర ఉండి ఆడిన "బ్యాడ్మింటను"ను ప్రత్యేక నిర్దేశములు. గెలుపొందినవారికి బహుమతులు నొసగబడినవి.

శ్రీయుత తహసీల్దారుగారును, రషీదుద్దీన్ సాః, వకీలుగారును మన ప్రభువుగారి గుణగణములను వర్ణించుచు నుపన్యసించిరి. శ్రీ ప్రభువుగారికిని, వారి కుమారులకును, కుమార్తెలకును, దీర్ఘాయురారోగ్యైశ్వర్యములనొసంగుటకు ప్రార్థనలు సల్పిన తదుపరి సమావేశము ముగిసినది.

రోడ్డు పైన శవము

మొన్న తహసీలు కచ్చేరికి వెళ్లు రోడ్డుమీద ఒక శవము పడియుండెను. ఒజారుకు వచ్చిన ఏ పల్లెటూరి మనుష్యుడో చచ్చియుండవచ్చునని తలంచుచున్నారు. పంచనామా జరిగిన తరువాత శవమును కంత్యసంస్కారమునకు నొసగబడినది

తహసీలు దారుగారు మొరనాలించుట

ఊరి కానుకరువనున్న తమ్మిచెఱువు లేక ఓంకారగుండమును, పసమరకున్న రావుల చెఱువును బ్రాహ్మణులచే వేయింపబడుటయేగాక హిందూ ధర్మకృత్య నిర్వహణమున కుపయోగపడుచుండెడిని. అవి యెన్నడు త్రవ్వింపబడినవియో చరిత్రను తెలియరాకున్నది. వేల సంవత్సరములనుండి యీ చెఱువులపై బ్రాహ్మణ స్వత్వ మబాధితముగ నడచుచు వచ్చుచున్నది. ఆ చెఱువుల కట్టలను నేటికిని బ్రాహ్మణులే పోయించుచున్నారు వేల రూప్యముల వెచ్చించి బ్రాహ్మణులే వానికి రేవులను కట్టించియున్నారు. ఈనడుమ లోకల్ఫండు కమిటీలో ని సెలవుల మనం ... మీద మొదట్లో ... తీర్మానించుకొని వానిని తెలిసి బ్రాహ్మణులందరును శ్రీయుత తహసీలుదారుగారికి మెమోరియల్ విజ్ఞాపనపత్ర మొసంగిరి. వారును దయదలచి ఏడుగురు బ్రాహ్మణుల సాక్ష్యములను గొని యీ చెఱువులపై బ్రాహ్మణుల కనాదిగానుండిన హక్కుల కెట్టి భంగమును నాటిల్లదనియు, లోకల్ఫండు కమిటీ తీర్మానమునుచే వారి హక్కులకే లోపమును రాజాలదనియు తీర్పునిచ్చి ప్రజల దీవనలకు పాత్రులై యున్నారు. వారెంతయు కృతజ్ఞతల కర్హులు.

*   *   *   *

యూర్గంపాడు

(స్వకీయ విలేఖరి)

౨౫-౧౨-౧౩౪౪

ఇక్కడి నవాబు తహశ్శీలుదారుగారు మహనీయ వహించిన శ్రీనిజాం ప్రభువుగారి జన్మదినోత్సవమును అత్యంత వైభవముగ జరిపించిరి. తహశ్శీలు కచ్చేరి అవరణమంతయు తోరణములతోను, జెండాలతోను అలంకరించబడెను. ఉదయము ౯ గంటలకు సంస్థాన ఖాల్సా అధికారులును, గ్రామ ప్రముఖులును సమావేశమైరి. శ్రీ ప్రభువువారి రూప పటమును సింహాసనాసీనునిచేసి పూలమాలలతో నలంకరించిరి. సంస్థాన ఖాల్సా పోలీసువారు కవాతుచేసి సలామీ చేసిరి. తహతానియా మదరసా విద్యార్థులు, బాలికలులు డ్రిల్లు చేసి ప్రభువుకై కీర్తనము పాడిరి. నాజరు సాః తాలీమాత్ సమస్థానగారు శ్రీ ప్రభువువారిని స్తుతించుచు ఆశీర్వాద పద్యముల చదివిరి. యావన్మందియు శ్రీ ప్రభువువారికి వందనము చేసిరి. గౌరవార్థము తుపాకులు పేల్చబడినవి, బాండు వాయింపబడెను. ఒడిపిల్లలకు మిఠాయి పంచిపెట్టబడెను. బీదలకు, కుంటి గ్రుడ్డివారలకు అన్నదానము చేయబడినది. ఇటుల జన్మ దినోత్సవమును జయప్రదముగ ముగించిన శ్రీ తహశ్శీలుదారుగారును, పేష్కారుగారును ఎంతయు ప్రశంసనీయులు

మ. ఘ. వ. నిజాము ప్రభు వరేణ్యుని జన్మ దినోత్సవ సంతోషమున

పదివేలప్రజలకు ఔషధముఉచితముగా పంచిపెట్టబడును

నిజామ్ ఆయుర్వేదిక్ సదరు దవాఖానా, సుల్తానుబజారు

వారిఅభినందనీయమైన ప్లేగు ఔషధము మా ఔషధశాలలో క్రొత్తగా సేకరించిన వనమూలికలతో మాత్రలు తయారు చేయబడినవి. ఈశ్వరానుగ్రహమున, వరుసగా యీ మాత్రలు ఒక వారమువరకు తీసుకొన్నచో ఆరుమాసములవరకును, రెండువారములవరకును తీసుకొన్న ఒకసంవత్సరమువరకును ప్లేగు క్రిములు సోకకుండ పూర్తిగా తప్పించుకొనగలరని మానమ్మకము. ప్లేగుటీకాలు తీయించుకొను అవసరముండదు. ఇంకొక విశేషము ఈ ఔషధమువలన లాభమేగాని నష్టమెప్పుడును కలుగదు. పంచిపెట్టబడు సమయములు ఉదయము 8 గంటలనుండి 12గం॥ వరకు, సాయంకాలము 4గంటలనుండి 7 గంటలవరకు.

మ. ఘ. వ. ప్రభువు గారి రజతోత్సవము

జిల్లాలలో ఏర్పాటులు

మ. ఘ. వ, నైజాంగారి రజతోత్సవ సందర్భమున వరంగల్లులో ఘటికాస్థానమును, అనాథ శరణాలయము, ఒక వైద్యశాల కట్టించునట్లు తెలిసినది.

*   *   *

ఈసుధ్యనే రాయచూరు జిల్లాలోని మాన్విలో తహసీల్దారగు అబ్దుల్ వాహిద్ గారి ప్రయత్నములపై ఒక బహిరంగసభ జరిగినది. మున్సిపుయగు గులాంమహమ్మదు అధ్యక్షులుగా నెన్నుకొనబడెను. ఈసభలో రజతోత్సవమునకై చందాల వసూలు చేయుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను.

*   *   *

సెప్టెంబరు ౨౪ వ తేదీ మంగళవారమున మహబూబునగరం జిల్లాలోని కల్వకుర్తి గ్రామములో మున్సిపుయగు మహమ్మదు యిస్మాయిల్ అధ్యక్షతన నొక పౌర సభ జరిగెను. తాసిల్దారగు సయ్యదు వాహీదుల్ హక్కునగారు రజతోత్సవముగుజరుపుటయొక్క ప్రాముఖ్యమునుగూర్చి వివరీకరించిరి జానకిరామరావుగారు ఉపన్యాసమును తెలుగులో కమార్చి చెప్పిరి. నిధుల వసూలుకై యొక ఉపసంఘము నియమింపబడెను.

సపట్ లోషన్



చర్మవ్యాధులకు అద్భుత నివారిణి గిరకర్మము, గజ్జి ౨౪ గంటలలో కనుగుబడు చర్మముమీదగాని వస్త్రముమీదగాని మచ్చలుపడవు ప్రయత్నించి సమాధానపడుడు.

వెల. 1 ఔన్సు రు. 0-6-0
4 ఔన్సు. రు 1-4-0
పోస్టేజి ప్రత్యేకము.
ఉత్తర ప్రత్యుత్తరము ఒంటి గ్లీషులో

సపట్ అండుకో., (ఎం. ఎస్.)
బొంబాయి నెం 2.

ఆ నిరాశాభావము
—ఆ శిథిల జీవనము

ఆమెకు యేండ్లు యెక్కువలేవు ఆమె యీ విశాల ప్రపంచములో హాయిననుభవిస్తు గృహిణిగ నీపనై కలకల లాడుతూ వుండాలి. కాని ఆమె స్వప్నములో నిరాశాభావము శాశ్వతానుగ మేర్పరను కొన్నది. తానొక శిథిలజీవినని ఆమె అనుకొంటూవున్నది.

సౌందర్యము, సౌఖ్యము గజ్జెకట్టుకొని గంతులువేయవలసిన యీ లేతవయసులో యింతటి నిరాశయా? స్త్రీ జీవితము యీవిధముగా చిదికిపోవుటకు ఆమెకుగల ఋతుసంబంధమైన దోషము లేకారణము. కిలకిలలాడించు కడుపునొప్పి, క్రమము తప్పిన ఋతుస్రావమే స్త్రీ సౌఖ్య జీవితానికి అంతరాయములు.

ఈ అంతరాయములను తొలగచేసి శాశ్వతముగ స్త్రీల నారోగ్యవంతులుగ జేయగల ఔషధరాజము లోధ్ర లోధ్ర సేవనము వేలకొలది స్త్రీలకు ఆనందారోగ్యములను ప్రసాదించినది. మీరెందుకు రహస్యమును తెలిసికొనరు.

గర్భాశయ రోగ నివారిణి

లోధ్ర

"లోధ్ర" అన్ని షాపులలోనూ దొరకును.

ఆంధ్ర వార్త

తెలుగు దిన పత్రిక

[స్వకీయ విలేఖరి]

బెజవాడ అక్టోబరు ౪

బెజవాడలో ఈ విజయదశమి పండుగ రోజున "ఆంధ్రవార్త"యను తెలుగు దినపత్రికను ప్రారంభించుటకై శాస్త్రిగారు డి.కె. రావుగారు ప్రా ను కొ ని యు న్నా రు. ఆ పత్రికకు ప్రధాన సంపాదకత్వమును వహింపనున్నవారు గ్రాంథిక నాయకులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు పంతులుగారు. హైదరాబాదునకు వచ్చేసినారు పత్రికా విధానములలో ఆంధ్రరాష్ట్రోద్యమమును తీవ్రముగ సాగించుటయే కాకుండ తెలంగాణా ఆంధ్రుల శ్రేయమును గురించి విశేషముగ పాటుపడుటయై యున్నదని తెలియుచున్నది.

మోటారు కాలువలో పడుట

విఖారాబాదుకు అతి వేగముతో పోవుచున్న ఒక మోటారు అచ్చటికి ౩౦ మైళ్ల దూరమునవున్న శివారెడ్డి పేటకు సమీపమున గంగాదుంకలలోతుగల యొక కాలువలో పడినది. డ్రైవరుకు ఒక చాటసారికి దెబ్బలు తగిలినవి. మోటారు చాలవరకు ధ్వంసమై పోయినది.

డాంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుటవలన

బలహీనము

పోగొట్టును


బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము గలిగించును.

ఒకబుడ్డివెల ౧ రూపాయి.
పోస్టుఖర్చులు ౯ అణాలు.
ఎల్లషాపులందును దొరకును.

K. T. DONGRE &Co.,
GIRGAON, BOMBAY

సహారా ఎక్స్ట్రా



8 శుభ్రమైన సన్నని క్షౌరములకొరకు సహారా ఎక్స్ట్రా బ్లేడును వాడుడు.
5 గల బ్లేడ్లు పాకెట్ వెల 4 అణాలు
పోస్టుబాక్సు నెం. 154. బొంబాయి.

మన రాష్ట్ర విద్యావిధాన చరిత్రము

మొదటి పేజి తరువాయి

జిల్లాలందున పాఠశాలల నిర్వహణార్థము అధికారులు నియమింపబడిరి రాష్ట్రమునందేర్పరుపబడిన ౫ డివిజనులందు సదరు మొహతమీములు నియమింపబడిరి. ౯ జిల్లాలందును అధికారులు నియమింపబడిరి. ఇందుచే జిల్లాలందును, గ్రామములందును గల పాఠశాలల పరీక్ష సక్రమముగా జరుగుచుండెను ఇట్లు క్రమ విధానము ప్రవేశపెట్టుట వలన ౧౨౯౧ సం॥రము వరకు కొంతఫలితము గోచరించెను. ఈ సంవత్సరమున రాష్ట్రమునందు దిగువరీతిగా పాఠశాలలుండెను:—

౧ కళాశాల
౩ ఆంగ్ల పాఠశాలలు
౧౯ ఆంధ్ర పాఠశాలలు
౩౫ మహారాష్ట్ర పాఠశాలలు
౧౦౫ ఫార్సీ పాఠశాలలు

ఈ పాఠశాలలందు విద్య గరపుటకు ౨౧౫ గురు యుపాధ్యాయులు నియమింపబడిరి. అనతికాలమునందే రాష్ట్రముయొక్క జన బాహుళ్యమునకీ పాఠశాలలు చాలకపోయెను అందుచే క్రమముగా పాఠశాలల సంఖ్య హెచ్చగావింపబడెను. ౧౩౨౯ సం॥రము వరకు పాఠశాలలసంఖ్య దిగువ విధముగా హెచ్చెను.

౨ కళాశాలలు
౧౦ ఉన్నత పాఠశాలలు
౪ ప్రత్యేక పాఠశాలలు
౩౩ మాధ్యమిక పాఠశాలలు
౩౦౭౪ ప్రాథమిక పాఠశాలలు

ఇందు ౩౨౪ ప్రభుత్వ పాఠశాలలున్ను, ౧౦౧ ప్రభుత్వ సహాయక పాఠశాలలును, ౨౬౩౧ ప్రైవేటు పాఠశాలలును నైయుండెను దీనవలన నాడు ప్రభుత్వ పాఠశాలలకంటె ప్రైవేటు పాఠశాలలు యెన్నియో రెట్లు హెచ్చుగానుండెనని గోచరించును ఈ పాఠశాలలందు ౭౦౨౧౩ గురు విద్యార్థులు విద్య నభ్యసించుచుండిరి వీరిలో

కళాశాలలందు	౩౧౩	గురు
ఉన్నత పాఠశాలలందు	౧౧౦౭	,,
మాధ్యమిక పాఠశాలలందు	౭౩౬౧	,,
ప్రాథమిక పాఠశాలలందు	౫౧౨౯౬,,	
ప్రత్యేక పాఠశాలలందు	౨౦౬	,

విద్యార్థులుండిరి నాడు విద్యాశాఖపై ౫౯౮౭౩ రూప్యములు వ్యయపరుప బడుచుండెను

ఇట్లు విద్యాశాఖ ఘనతవహించిన శ్రీ అరవ నిజాం ప్రభువుగారి యభిమానాదరముల వలనను, ప్రభుత్వాధికారుల ప్రయత్నముల వలనను యభివృద్ధి నొందసాగెను పాఠశాలల సంఖ్యయు క్రమముగా నభివృద్ధిజెందెను విద్యాశాఖపై గావింపబడు వ్యయము ఇతర శాఖలపై గావింపబడు వ్యయమునకంటె క్రమముగా హెచ్చసాగెను కాని ఎప్పటికప్పుడు సంఖ్య మాత్రము సంతృప్తికరముగా నభివృద్ధి గాంచలేదు ఇందులకు కారణము ప్రజలు తమ బాలురను పాఠశాలల కంపకపోవుటయు, వేరొక ముఖ్యకారణము ప్రభుత్వ పాఠశాలల విద్యావిధాన పద్ధతి ప్రజల నాకర్షింప జాలకపోవుటయునై యుండెను గ్రామవాసులు తమ బాలురను అధికముగా ప్రైవేటు పాఠశాలలకే (వీధిబడులకు) పంపుచుండిరి. ఈ బడులందు గ్రామవాసుల నిత్యకృత్యముల కగత్యమగు విద్య బోధింపబడునని వారి యాశయమైయుండెను. గ్రామ వాసులు తమ బాలురను పాఠశాలల కంపకపోవుటకు వేరొక ముఖ్యకారణము, వారు విద్యవలన గలుగు లాభములను గుర్తెరుంగకుండుటయై యుండెను, వీరు బాలుడు కొంత యుంగిత జ్ఞానమును పొందగనే తమ జీవితవృత్తి యందు ప్రవేశపెట్టుచుండిరి. వీరు తమ బాలురు పాఠశాలలందు విద్య నభ్యసించి నౌకరి చేయుదురని తలచుచుండిరి ఈ అభిప్రాయము చేతికిని గ్రామవాసులయందు ప్రబలియే యున్నది.

ఆశాభంగమైన జ్యోతిష మహాసభ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు సెప్టెంబరు ౨౯

ప్రథమాంధ్ర జ్యోతిష మహాసభ యీరోజున సాయంత్రం ౩ గంటలకు "శ్రీ పీఠ"మందు శ్రీ కళ్యాణానంద భారతీ స్వామివారి అధ్యక్షత క్రింద సమావేశమైనది. వివిధ ప్రాంతముల నుండి సభ్యులు దయచేసిరి తొలుత పిఠాపుర ఆస్థానపండితులు శ్రీపాద వెంకటరమణ దైవజ్ఞశర్మగారు శ్రుతిపారము గావించిరి పుష్పమాలాలంకృతులైన పిదప పూర్వము హైద్రాబాదు కళాశాలలో పదార్థ విజ్ఞానశాస్త్ర పండితులుగా నుండిన శ్రీ డాక్టరు పీమారి వెంకట్రామయ్య పంతులుగారు (విజయనగరము) సభా ప్రారంభోత్సవమును జరిపిరి పంతులుగారి యుపన్యాస మతిగంభీరముగను సారవంతముగను ఉండెను ప్రాచీన ఆధునిక గణిత విధానములను రెంటిని సమగ్రముగ ఏకముఖము నకు తేవలెనని తెలవిచ్చిరి సిద్ధాంతులకు ఆధునిక గణితజ్ఞులయొక్కయు, ఆధునిక శాస్త్ర గణితజ్ఞులకు సిద్ధాంతుల యొక్కయు అన్యోన్య సహకారము అత్యవసరమనిరి అనేక శాస్త్రీయ ఉదాహరణలను అంకెలతో సభ్యులకు ప్రబోధించిరి గణిత విద్యార్థులను శ్రద్ధగా హిందూ జ్యోతిర్గణితమును పఠించుమని పంతులుగారు చెప్పిన హితవు సభ్యులను ముఖ్యముగ ఆకర్షించినది

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు (చెయిర్మన్, గుంటూరు) ప్రాచీనమైన శాస్త్ర విద్యలను ముఖ్యముగ జ్యోతిషమును వృద్ధి చేయవలెనను భావములతో ఉపన్యసించిరి.

శ్రీకళ్యాణానంద భారతీస్వామివారు బహు దీర్ఘమైన ఉపన్యాసము గావించిరి ఆధునిక కాలములో రాజ మహేంద్రవరములో ప్లవ సంవత్సర అధికమాసము "ఆషాఢమా శ్రావణమా"యను మీమాంసపై జరిగిన జ్యోతిషసభ ప్రఖ్యాతమైనదనిరి అప్పుడు శ్రీ లోకమాన్య తిలకుగారి సహాధ్యాయి యయిన తమగురువు శ్రీ బోధానంద భారతీ స్వామివారు భారత వర్ష మంతటిలోను ఖ్యాతిగాంచి "దైవజ్ఞ సార్వభౌమ" బిరుదము శ్రావణీవాదమును నిలబెట్టినందులకు పొందిరనిరి వీరును కొన్ని శాస్త్ర విషయములను వివరించిరి స్వామివారి ముఖ్యాశయము "జ్యోతిష పండిత పరిషత్తు"ను స్థాపించి పరిశోధన చేయించుటయే ననిరి

సన్మానసంఘ కార్యదర్శి ముసర్ల శ్రీరామ నృసింహం పంతులుగారు ఆయిదు తీర్మానముల అధ్యక్షులకు జూపిరి మొదటి తీర్మానము స్థాయిసంఘ నిర్మాణము అది ఏకగ్రీవముగ అంగీకరింపబడెను సభ్యులు — ౧ శ్రీస్వామి వారు ౨ శ్రీ వెంకట్రామయ్య పంతులు ౩ క వెం. ల నరసింహారావు పంతులు ౪. కె ఎం. రంగాచారి (తిరువళ్లూరు–చెంగల్పట్టు జిల్లా) ౫ డాక్టరు జె దక్షిణా మూర్తి పంతులు ౬ చిప్రకుల వెంకటరమణశాస్త్రి ౭ మాళిపాళ అక్క సోమయాజులు, ఎం ఎ ౮. వి. వెం. శ. రామబ్రహ్మశాస్త్రి ౯ ప్రయాగ శేషాద్రిశాస్త్రి ౧౦ పాతూరి సుబ్బరాయశాస్త్రి ౧౧ ముసర్ల శ్రీరామ నృసింహం (సమావేశకర్త, కార్యదర్శి] గార్లు. (ఇంకను సభ్యులను చేర్చుకొను హక్కుతో)

మిగిలిన తీర్మానము లక్కరలేదని అధ్యక్షులనిరి వెంకట్రామయ్య పంతులు, సభ్యులు సభాపతిని కార్యక్రమమును సాగనిండని ప్రార్థించిరి కాని వారు నిరంకుశముగా సభ్యుల భావములకు వ్యతిరేకముగ సభనాపుజేసిరి. మరునాడు తిరిగి ప్రతినిధులందరు సభాపతిని సభ జరుపనిండని కోరిరి. స్వామివారిదివరలో "సప్తర్షి మండలము"ను గుఱించి వ్రాసిన వ్యాసమును శ్రీపాద శర్మగారు ఖండించుచు వ్రాయగా వారికి "ఆంధ్ర" పత్రిక స్వామియిచ్చిరట అందుకని శర్మగారు సభకురాని పద్ధతిని సభ సాగగలదని అధ్యక్షుడు చెప్పిరి ఆట్లైన చో తొలిరోజున సభా ప్రార్థన చేయుటయు సభలో నుండుటయు, శర్మగారు వచ్చినందులకు సంతోషమనియు చెప్పిన స్వామికి మరునాడు బుద్ధిమారుట న్యాయసమ్మతము కాదు స్వామివారు తామధ్యక్షులమని మరచి "సింహాసనపత్య" అధికారము చలాయించుట హాస్యాస్పదమైనది అధ్యక్షునికి విశేషాధికారములుండవచ్చునేగాని సభా ప్రతినిధుల ఏకగ్రీవాభిప్రాయమును ధిక్కరించు హక్కులేదు సభ నడిపించవలెనని వెంకట్రామయ్య పంతులుగారెంత స్వామితో చెప్పి కృషచేసినను "అశర్మరాకున్న సభ జరుగద"నిరి తోడి ప్రతినిధి లేనంత మిగిలసభ్యులు సభను జరుగుట కంగీకరింపలేదు ఎంతో కార్యక్రమము మాగిపోయినది ఆంధ్రదేశ జ్యోతిషమహాసభ మిక్కిలి ఆశాభంగమును కలుగజేసెను.

శ్రీ అరసనిజాము గారు ౧౯౧౦ వ సం॥రమున కీర్తిశేషులైరి ఆ సంవత్సరమున విద్యాశాఖపై ౨౨౫౨౯ రూప్యములు వ్యయపరుపబడెను పాఠశాలలసంఖ్య సుమారు రెండువేలకంటె నధికమైయుండెను ఇందు ఒక వేయికంటె నధికముగా ప్రైవేటు పాఠశాలల ఉండెను ౧౯౧౧ సం॥రమున ౧౭౩౭౪౬౭ ప్రజలందు ౨౦౦౬౨౦౧ గురు విద్య నభ్యసించు యీడుగల బాలురుండిరి. ఇందు ౯౭౯౫౯ గురు బాలురు మాత్రము అనగా ప్ర- శ ౪.౨ గురు పాఠశాలల కేగుచుండిరి ఈ సంఖ్య వలన రాష్ట్రీయులు విద్యా ప్రాముఖ్యత నెంతవరకు గ్రహించిరో విదితమగును

శ్రీ కృష్ణ భవన్ రెస్టారెంట్

ఆంధ్రులకు
[illegible] లక్షల నిజాం
రాష్ట్రాంధ్రుల అభివృ
ద్ధికి ముఖ్యసాధనము?
గోలకొండ పత్రికా
పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizams Dominions

వర్తకులకు
నిజాంరాష్ట్రములో వినివిధ
జిల్లాలలోని ఆంధ్రులకు
మీ మాల ప్రకటనలకు
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము.

Vol. 10.	Thursday 10—10—1935	No. 42.

ప్రాచీన హైందవ సామ్రాజ్యము

డాక్టరు మూంజి గారి రెండవ ఉపన్యాసము

(స్వకీయ విలేఖరి)

[illegible] శ్రీయుత బాలకృ[illegible] "హిందూమత [illegible] అనుసరించి, [illegible] గాంధీపార్కులో [illegible] శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావు [illegible]గారి అధ్యక్షత క్రింద జరిగిన సభలో [illegible] ఉపన్యాసము నిచ్చిరి —

[illegible] హిందూమతము భారతవర్ష మం[illegible] అఫ్ఘనిస్థాన్ పర్షియా మ[illegible] దేశములలో వ్యాపించియుండెను పురా[illegible] హిందువులసం[illegible] యుండెను అరబ్బీజాలలో ఇస్లా[illegible] క్రైస్తవమతము కాని యుద్భవించి యుండలేదు అట్లుండగా హిందువుల సంఖ్య [illegible] ప్రాబల్యముండునా! [illegible] పేరు [illegible] బిస్తాన [illegible] ప్రసిద్ధమైన [illegible] మహారాజు [illegible] ఆరబ్బీజాలలో "జూరాష్ట్రియన్లు" మత[illegible] ముండెనో లేదో చెప్పలేము. అఫ్ఘనిస్థానమంత యు హిందువుల భూమిగానుండి "గాంధారి" [illegible] క్రింద [illegible] హిందూరాజులు [illegible]లో పరిపాలించు [illegible] ఆ రాజ్యములో [illegible] యుండెడిది మహమ్మదు గజిని అఫ్ఘనిస్థానముపై దండ యాత్రవెడలినప్పుడు ఇస్లాము మతమును స్వీకరింపుమని అచటి హిందూ రాజులను బలవంత [illegible] గోమాంసాదులను [illegible] మహమ్మదీయుల [illegible].

[illegible] సం॥ల క్రితము కాశ్మీరదేశమంతయు హిందూస్వామియని [illegible] కాశ్మీర బ్రాహ్మణులు మిక్కిలి తెలివి తేటలు కలవారు [illegible], సర్ తేజబహదూరు [illegible] కాశ్మీర బ్రాహ్మణులే [illegible] మహమ్మదు ఇక్బాల్ గారు [illegible] చెందిన హిందువని నాకు చెప్పెడెను డా[illegible] కిచ్లూ [illegible]గారు పూర్వము హిందువు లు ఇప్పటికిని వారి కుటుంబీకులు హిందువులు గానున్నారు శ్రీనగర పురవీధిలో ఒక మహమ్మదీయసోదరుని చేరదీసికొని "పండిత అబ్దుల్ [illegible]" అని పిలిచెదము. [illegible] సం॥ల క్రితము కూడ కాశ్మీరము చాలవరకు హిందూప్రాబల్యముగనే యుండెడిదని నా [illegible] నేడు చూడుడు కాశ్మీరములో నూటికి [illegible] మహమ్మదీయులుగ నున్నారు [illegible] [illegible] ప్రౌఢ[illegible] కాశ్మీరములో నేడు [illegible] మహమ్మదీయులు [illegible] ఏబదిసంవత్సరము [illegible] క్రితము నా బాల్యములో [illegible] నూటికి [illegible] హిందువులు [illegible] ము [illegible] యుండెడివారు నేమలసంఖ్య [illegible]

రుమా[illegible] రాష్ట్రము [illegible] రాష్ట్రము [illegible]హిందూస్థానములో మహమ్మదీయు [illegible]

మూడుసం॥ల క్రితము నేమలందరములో [illegible] ఒక క్రైస్తవ మతసంఘమువారు ఒక సం వత్సరమునకు నలుబదివేల పౌనులు (సవరనులు) హిందూదేశములో మతప్రచారమునకై వ్యయపరచిరని తెలిసికొని

మనదేశములో రమారమి నూరు క్రైస్తవమిష నరీలు కలవు [illegible] ప్రవిసాంతన హిందువుల ను క్రైస్తవులనుగా మార్చుట కెంతోధనము ఖర్చు చేయుచున్నారో గాంచుడు మహమ్మదీయుల [illegible] సం॥ల పరిపాలనలోను [illegible] మంది హిందువులు ఇస్లామును స్వీకరించిరి [illegible] క్రైస్తవులు తమ మతములో [illegible] క్రైస్త వులు [illegible] హిందువులపై [illegible] వాడుచున్నారు [illegible] దినమునకు [illegible] ది హిందువులు [illegible] క్రైస్తవు లగుచున్నారని "హిందు [illegible] ఒకరు వ్రాసిరి [illegible] [illegible] హిందువులు క్రైస్తవులైరి క్రైస్తవుల మత ప్రచారము [illegible] భారతములో [illegible] మహమ్మదీయులు [illegible] క్రైస్తవులయు [illegible] హిందూమత [illegible] బలహీనముగనున్న [illegible] క్రైస్తవులు [illegible] మహమ్మదీయులను [illegible] ప్రయోజనము లేదు [illegible] నచేయుచుందురు వారిసంఖ్యను హెచ్చుచేసి కొనుటకై ప్రయత్నించుచుందురు [illegible] మతప్రచారము [illegible] యిరుకునపోయి ఎవరికి చెందనివారము [illegible] అమహమ్మదీయ క్రైస్తవమత ప్రచారములకు సంఘటనమే [illegible]

మహమ్మదీయు లందరును ప్రతినిత్యము వారి మతగురువగు ఖలీఫా యొక్క శ్రేయముకొరకై [illegible] ఇస్లాము మత సంరక్షణకు అఫ్ఘనిస్థానము, పర్షియా, టర్కీ రాజ్యములు గలవు క్రైస్తవమత రక్షణమునకు యూరోపులో ని [illegible] సామ్రాజ్యములు పూనుకొని యున్న వి. కాని హిందూ మతమును సంరక్షించుటకు ఏ రాజ్యము (లేక) కలదు? మన హిందూ మత మును రక్షించుటకు ఒక సంరక్షకుడు కావలెను ఇంగ్లండు రాజునకు అనేక బిరుదములు కలవు కాని వాటిలన్నిటికంటె "క్రైస్తవ మత రక్ష [illegible]" బిరుదము చాల యుక్తమైనదని ప్రజలు తలచెదరు. నా యుద్దేశములో హిందూమతము యొక్క అవతారమూర్తి [illegible]

రెడ్డిహాస్టల్ వ్యవహారములు

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికా సంపాదకులకు —

అయ్యా,

[illegible]క్రమమైన ఏటేట ఎన్నికలేల లేవు అనుదానికి హాస్టలువారు జవాబు వ్రాయలేదో లేక వ్రాసినను మీరు ప్రకటింపలేదో యేదియె ట్లున్నదో!

ఒకవేళ ఈసంవత్సరము ఎన్నికలు జరుప కుండిన ఎట్లు? దానికి రెడ్డిజనసంఘ నియమావళిలోని దఫా [illegible] లో నిట్లున్నది (నావద్ద ఉర్దూ నియమావళి ఉన్నది తెనుగు రెడ్డిజనసంఘమువారు ముద్రించినారో లేదో?)

ఆ నిబంధనలో ఇట్లున్నది—

"మహాజనసభయొక్క అసాధారణసభ ము[illegible] కార్యనిర్వాహకులు కాని లేక అన్దరు స భ్యులుగాని (అందులో అధికారవర్గము చేరసి చేరకపోని) కోరుటకు [illegible] యిచ్చినట్లయిన కార్యదర్శి ఒకటిరెండువారము లలో మహాజనసభను ఏర్పాటు చేయవలసి యుండును"

సభ్యులనగా దఫా [illegible]లో చెప్పిన ప్రకారము నెలకు [illegible] రూపాయి యిచ్చువా రుగూడ చేరినారు మరియు నేను విన్నంతవరకు రెండెండ్లక్రిందటనే నెలకు [illegible] చందలు గా [illegible] యిచ్చువారుకూడ సభ్యుల లెక్కలో చేరినారు

అనేకవేల మహాపురుషులకు రెడ్డిజనసంఘ [illegible] యుండునదే తెలియనందున నెను "ఒక [illegible]" గారు వ్రాసినవి [illegible] ములో [illegible] వలసివచ్చినది

ఇట్లు
ఇంకొక రెడ్డి చందాదారు

[illegible] శ్రీమదన మోహన మాలవ్యా పండితు డు హిందువుల మతసంరక్షణకు ఉపసరమైనచో [illegible] నవరుని సేవింపవలెను హిందూమహాసభ నాశ్రయింపవలెను క్రైస్త వులు మహమ్మదీయులు తమ మతాభివృద్ధికై లక్షలాది ఖర్చుచేయుచున్నారో హిందూ సోద రులు హిందూ మహాసభను వృద్ధి చేయవలెను క్రైస్తవ మహమ్మదీయులకువలెనే హిందువులు కూడ తమ మతమును ప్రపంచములో వ్యాపింప జేయుటకై ఆశ కలిగియుండవలెను, మహమ్మ దీయమతమునకు సైన్యములు కలవు క్రైస్తవ మతమునకు సైన్యములు కలవు కాని హిందువు లకు సైన్యమేది! ఆంగ్ర నీమ [illegible] సైనికరాష్ట్రము ఆంగ్ల సామ్రాజ్యము భారతీ [illegible]లో గణనీయమగుస్థాన మలంకరించు చున్నది కనుక ఆంధ్ర రాష్ట్రము ఒక అన్ని "రామ దండు" తయారు చేయవలెను ప్రతి హిందూ స్త్రీయు పురుషుడును తన మతమును సంరక్షింపవలసి యున్నది. హిందూ మహాసభ మనలను రక్షింప నేర్పడినది, [illegible] మీరందరును సేవింపుడు.

ఆంధ్రభాషావాదచర్చ

ఇటీవల [illegible] వాదోప వాదములు కొన్ని సభలలో జరిగినవి. ఇంతవరి కు [illegible] ప్రాశస్త్యము నుగురించియు పూ ర్వకవిత్వములోని నిరసత్వమునుగురించి కొం దరుపన్యాసములు నచ్చచెప్పినారు దానివలన ఆనేకులలో ముఖ్యముగా యువకులలో కొన్ని [illegible] కనుక యువకుల [illegible] నిష్పక్షపాతబుద్ధితో [illegible] రాష్ట్ర [illegible] ముందుంచుట [illegible] ముచున్నది [illegible] [illegible]ఆంధ్ర భాషానిలయము లో నొక వాదప్రతివాదము (Debate) ఏర్పాటుకాయుటకై [illegible] కవిత్వము ఉత్తమమనువ్, ఇద్దరు ఆధునికకవిత్వ [illegible] మునను ఉపన్యాసములిచ్చు యేర్పాటు చేయ వలెను [illegible]

[illegible] వేంకటేశ్వర్లుగారు

[illegible] సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు

ఆధునిక కవిత్వపక్షములో

[illegible]

[illegible] ప్రొఫెసర్ రాయప్రోలు సుబ్బారావుగారును వాదించవలెను

అధ్యక్షులు [illegible] హనుమంతరావు గారో, బూర్గుల రామకృష్ణారావు గారో, [illegible] గారో ఏర్పాటుగావలెను

ప్రతియుపన్యాసకునికి [illegible] లేక ము ప్పావుగంటయు [illegible] యియ్యవలెను ఇట్లు చేసిన సు మారు మూడుగంటల కాలము పట్టును సా యంత్రము [illegible] గంటలకు ప్రారంభము కావలెను [illegible] గంటలకు సభ ముగియ వలెను మూగ్గురుముగ్గురు ఉపన్యాసకులు అనరు [illegible] చేయవచ్చును లేక రెండుదినములు సభ [illegible] యింపవలెను, ఇట్లు చేసిన ఇది అపూర్వసభ అనిపించుకొనను వ్యక్తిదూషణములుగాని, అ శ్లీలవాక్యములుగాని ఉపన్యాసములలో నుండ కూడదు సక్రమపద్ధతిపై విమర్శలుండవలెను. ఈవిషయమున భాషాభిమానులు తమతమ అభి ప్రాయముల నియ్యగలరు సభ అవసరమని తలచిన ఇప్పటినుండియే ఉపన్యాసకుల నియా మకము, ప్రభుత్వములో సెలవు మున్నగు విష యముల నేర్పాటులు మొదలు పెట్టవలెను పా ఠకులు ఉపన్యాసకుల నియామకవిషయములో మరియు సభయొక్క అవసరము విషయములో తమ అభిప్రాయముల నిత్తురని ప్రార్థన

ఇట్లు
ఒక భాషాసేవకుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor: K. Balakrishna Reddy